

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
ఆదివారం 16-3-2025 www.prajajyothinews.com పేజీలు : 10



నల్గొండ, సంస్థాన్ నారాయణపురం, మార్చి 15, (ప్రజాజ్యోతి ప్రతినిధి) :
రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ మెట్రో డెవలప్మెంట్ అథారిటీని (హెచ్ఎండిఏ) పరిధిని మరింత విస్తరించి దాని పరిధిని పెంచుతున్నది. భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని హైదరాబాద్ పరిధిని పెంచుతూ నూతనంగా రోడ్లు, రైల్వే లైన్, ఉపాధి, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ప్రణాళికలు సిద్ధం చేస్తుంది. ట్రిపుల్ ఆర్ పరిధిలో ఉపాధి కల్పనకు పరిశ్రమల ఏర్పాటు, ఫ్యూచర్ సిటీ, ఫార్మసిటీ ల నిర్మాణం, అన్ని గ్రామాలను, ఓ ఆర్ ఆర్ నుంచి నూతనంగా నిర్మించే ట్రిపులర్ రోడ్డును కలుపుతూ పాలు చోట్ల విశాలమైన గ్రీన్ ఫీల్డ్ రహదారులు నిర్మించనున్నది. హెచ్ఎండిఏ పరిధి విస్తరణతో వెనకబడిన మునుగోడు నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోయే అవకాశాలు ఉన్నట్లుగా తెలుస్తుంది.

మిగతా 10లో...

- త్రిబుల్ ఆర్ దక్షిణ భాగం కొత్త అలైన్మెంట్ ఖరారు అయినట్టేనా.....!
- ట్రిపులర్ కొత్త సర్వే ప్రకారం హెచ్ఎండిఏ పరిధి పెంపు
- హెచ్ఎండిఏ పరిధి పెరగడంతో త్రిపుల్ ఆర్ పరిధి స్పష్టం
- హెచ్ఎండిఏ పరిధిలోకి మునుగోడు లో నాలుగు మండలాలు
- గట్టుప్పల్ మండలానికి పట్టనున్న మహర్దశ
- ఓ ఆర్ ఆర్ నుంచి త్రిబుల్ ఆర్ లను కలుపుతూ పలు గ్రీన్ ఫీల్డ్ రహదారులు




## హెచ్ఎండిఏ పరిధి విస్తరణతో అభివృద్ధి వైపు

# మునుగోడు అడుగులు

## క్రీడలలో రాణించడం భవిష్యత్తుకు లక్ష్యం

11 లో..

- ప్రతి మనిషి జీవితంలో క్రీడలు చాలా ముఖ్యం
- రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి





## కృతజ్ఞత సభకు సర్వం సిద్ధం

నేడు తుంగతుర్తి బహిరంగ సభ.. ఏర్పాట్లు పూర్తి
స్థానిక సంస్థల ఎన్నికల శంఖారావానికి నాంది పలకనున్న సభ
వెంపటి పెద్ద చెరువు రిజర్వాయర్ ఏర్పాటుకు కృషి చేస్తా
30 వేల జనం తరలింపే లక్ష్యం
ఏర్పాట్లను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ తో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే మందుల సామెల్

11 లో..

## జోరుగా చెరువు మట్టి అక్రమ రవాణా

11 లో..

- అనుమతికి మించి తవ్వకాలు ఇట్టుక బట్టీలకు తరలింపు
- ప్రేక్షక పాత్ర పోషిస్తున్న అధికారులు



# ఎండిన వరి పొలాలను పరిశీలించిన సిపిఎం నాయకులు

## పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలి



**చిట్యాల మార్చి 15(ప్రజా జ్యోతి)**
వరి పంటలు ఎండిపోయిన రైతులకు ఎకరానికి ఇరువై ఐదు వేల రూపాయలు నష్టపరిహారం ఇచ్చి,ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు డిమాండ్ చేశారు.చిట్యాల మండలం చిన్న కాపర్తి గ్రామంలో శనివారం నాడు సిపిఎం, రైతు సంఘాల ఆధ్వర్యంలో ఎండిపోయిన వరి పొలాలు పరిశీలించి, రైతులను కలిసి మాట్లాడారు.భూగర్భ జలాలు అడుగంటి పెట్టిన పెట్టుబడి వెళ్ళే పరిస్థితి లేక రైతులు దిక్కు తోచని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పొలం ఎండని రైతు లేదని, కరువు జిల్లాలో ఉక్కిరిబిక్కిరి చేయడమే కాకుండా వేసవి లో తాగునీటి సమస్య తీవ్రంగా ఏర్పడుతున్నందన సంబంధిత అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం చిన్నకాపర్తి గ్రామంలో పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని గ్రామపంచాయతీ ముందు ధర్నా చేసి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కోనేటి రాములు, రైతు సంఘం మండల నాయకులు రూపని ఇద్దయ్య, శిరసు హన్మయ్య, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి వీరమళ్ళ వెంకటేశ్వర్లు,దేశపాక సైదులు, మహిళా సంఘం మండల అధ్యక్షురాలు రుద్రారపు పార్వతమ్మ, జయమ్మ,గోపమ్మ, చంద్రయ్య, శంకరయ్య, నర్సింహా, యాదగిరి, మెట్టు నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను విజయవంతం చేయాలి

**నేడు నుంచి కోదాడలో పెన్షనర్ల రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు**


**పెన్షనర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య**

**కోదాడ టౌన్, మార్చి 15 (ప్రజాజ్యోతి):**
కోదాడలో నేటి నుంచి మూడు రోజులపాటు జరిగే పెన్షనర్ల రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను పెన్షనర్లు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య కోరారు. శనివారం కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డితో కలిసి వారు మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో, తెలంగాణలో గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రస్థాయిలో పెన్షనర్లకు క్రీడా,సాహిత్య, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని నేడు ప్రారంభోత్సవానికి రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నల్లగొండ పార్లమెంటు సభ్యులు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, ఆల్ ఇండియా పెన్షనర్స్ సమైక్య జనరల్ సెక్రటరీ సుధాకర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి లింగన్న, సంఘ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు ముఖ్య అతిథులుగా పాల్గొని క్రీడా పోటీలను ప్రారంభిస్తారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 500 మంది పెన్షనర్లు



క్రీడా పోటీల్లో పాల్గొంటారని జిల్లాలోని పెన్షనర్లు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోల్లు రాంబాబు, కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, అక్కిరాజు వెంకట్రావు,కార్యదర్శి రఘువర ప్రసాద్, ప్రచార కార్యదర్శి వీరబాబు, ఖలీల్ అహ్మద్, జార్జి,చంద్రశేఖర్, సోమయ్య, వరప్రసాద్, పూర్ణచంద్రారెడ్డి,రాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కనకదుర్గ అమ్మవారి 22వ వార్షికోత్సవ ఉత్సవాలు



**చిట్యాల మార్చి 15(ప్రజా జ్యోతి)**
చిట్యాల పట్టణంలోని శ్రీ కనకదుర్గ అమ్మవారి 22వ వార్షిక మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ అర్చకత్వంలో దేవాలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో శనివారం తెల్లవారుజామున సుప్రభాతము పంచామృతాలతో క్షీరాభిషేకం, గణపతి పూజ,స్వస్తి వాచనము మంటపారాధన నిర్వహించారు.అనంతరం దుర్గా హోమం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ వార్షిక మహోత్సవంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడుతూ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. దేవాలయ అభివృద్ధికి సహకారం అందిస్తానని ప్రజలందరూ దైవచింతన కలిగి ఉండాలన్నారు.అంతకుముందు ఎమ్మెల్యేకు ఆలయ చైర్మన్, ప్రధాన అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి,నాయకులు పోకల దేవదాసు,జడల చిన్న మల్లయ్య,వనమా వెంకటేశ్వర్లు, ఎద్దులపూరి కృష్ణ,పాటి మాధవరెడ్డి, బొబ్బిలి రాంరెడ్డి, కుక్కల మోహన్,పొన్నం లక్ష్మయ్య,మారగోని రమేష్ గౌడ్,మిర్యాల గణేష్, జిట్ట బిక్షం,దాసరి వెంకటేశం, సహార్చకులు గోవింద మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

# పన్నాల మోహన్ రెడ్డికి నివాళులర్పించిన సిఐటియు నాయకులు

**చిట్యాల మార్చి 15(ప్రజా జ్యోతి)**



చిట్యాల పట్టణానికి చెందిన రైస్ మిల్లు డ్రైవర్ పన్నాల మోహన్ రెడ్డి అనారోగ్యం కారణంగా మరణించటం పట్ల సిఐటీయు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ తీవ్ర సంతాపం తెలిపారు.చిట్యాల లో శనివారం నాడు మోహన్ రెడ్డి మృతదేహం పై పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.మోహన్ రెడ్డి కి భార్య, ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారని తెలిపారు.వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి, సంతాపం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అవిశెట్టి శంకరయ్య, మండల నాయకులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి,ఐతరాజు యాదయ్య,మిల్లు డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ( సిఐటీయు) అధ్యక్షులు ఏళ్ల మారయ్య, నాయకులు గోధుమగడ్డ వెంకట్ రెడ్డి, మల్లారెడ్డి, మేకల పెంటయ్య,సిలివేరు యాదయ్య, బెల్లి కృష్ణయ్య, శేఖర్ రెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**బిజెపి నాయకుల సంతాపం**
చిట్యాల పట్టణానికి చెందిన పండాల మోహన్ రెడ్డి అనారోగ్యం కారణంగా మరణించడంతో ఆయన పార్థీవదానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్, నాయకులు బానుక ఉదయ్,పాలకూరి వెంకటేశం గురిజా రాజేష్,దోనూరు హనుమంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నడిగూడెం బిజెపి మండల ప్రధాన కార్యదర్శిగా రౌతు కళ్యాణ్

**నడిగూడెం, మార్చి 15 ,ప్రజాజ్యోతి:**



మండల కార్యాలయంలో మండల అధ్యక్షులు బండారు వీరబాబు సమావేశం జరిగింది ఈ సమావేశంలో ని రౌతు కళ్యాణ్ ను మండల ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకో వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి నూక పొంగు గురవయ్య కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు మూలం బిక్షమారెడ్డి,మండల నాయకులు లక్ష్మికాంత్, పోలే బోయిన వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్యాడ్లు పెన్నుల పంపిణీ

**నడిగూడెం, మార్చి 15 ,ప్రజాజ్యోతి:**



మండల కేంద్రంలో గల కొల్లు పాపయ్య జిల్లా పరిషత్తు బాలుర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు నడిగూడెం బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బోనగిరి ఉపేందర్ ఆధ్వర్యంలో శనివారం ప్యాడ్లు, పెన్నులు, పరీక్షా సామాగ్రి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బోనగిరి ఉపేందర్ మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా, ఇష్టంతో పరీక్షలు రాసేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు. జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకొని,చదువుకున్న పాఠశాలకు, గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి కాసాని సతీష్, షేక్ జలీల్, తంగేళ్ల లింగయ్య,పుట్టపాక ఉదయ భాస్కర్, కన్నెబోయిన మురళీకృష్ణ, అమరబోయిన సైదారావు, నక్క మహేష్, బొమ్మన బోయిన చందు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, కరుణ ఉపాధ్యాయులు శోభన్ బాబు, మీరాజుద్దీన్, పర్వతాలు, శ్రీనివాస్ రెడ్డి, చైతన్య అరుణ, జ్యోతి, హరిత,సునీత, సరిత, కల్పన, తిరుమల, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కరాటే లో ప్రతిభ చూపిన లిటిల్ ఫ్లవర్ విద్యార్థులు

**మిర్యాలగూడ, మార్చి 15,(ప్రజాజ్యోతి):** మిర్యాలగూడ పట్టణం లోని స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీ లిటిల్ ఫ్లవర్ స్కూల్ ఆవరణలో శనివారం కరాటే లో బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్కూల్ ప్రిన్సిపాల్ కె. కె. జయరాజన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు తమ లో ఆత్మ విశ్వాసాన్ని నింపడానికి, ఎటువంటి ఉపద్రవాన్ని అయినా ధైర్యం తో ఎదుర్కొని, తమను తాము రక్షించుకో వడానికి మార్షల్ ఆర్ట్ లో శిక్షణ ఎంతో ఉపయోగం అన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లలు కరాటే లోని కటాస్, స్పార్టింగ్, బ్రేకింగ్, స్టిక్ ఫైట్, నాన్ చాక్ కటాస్ వంటి అంశాలలో తమ ప్రతిభను ప్రదర్శించి, అందరినీఅబ్బురపరిచారు. ఇటువంటి శిక్షణ ముఖ్యం గా అమ్మాయిలకు చాలా ఉపయోగం అన్నారు. ప్రస్తుతం ఎప్పుడూ ఏ ప్రమాదం ముంచుకు వస్తుందో తెలియదు కనుక బాలికలు ఈ కరాటే లో శిక్షణ తీసుకోవటం వలన ఆపదలో ఎవరి మీద ఆధార పడకుండా, సహాయం కోసం



ఎదురు చూడకుండా, తమను తామే రక్షించుకోవచ్చు అన్నారు . ప్రదర్శన అనంతరం ప్రిన్సిపాల్ మంచి ప్రతిభ కనబర్చిన విజేతలకు ప్రశంసా పత్రాలు, బెల్టు ను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ సుజయ్ కుమార్ టి. ఎం., పి. ఈ. టి.లు శివశంకర్, నీలం రమేష్ ల తో పాటు ఇతర సిబ్బంది,పిల్లల తల్లి దండ్రులు కూడా పాల్గొన్నారు.

# కంప్యూటర్ తరగతులను ప్రారంభించిన ఎంఈఓ



**చిట్యాల మార్చి 15(ప్రజా జ్యోతి)** చిట్యాల మండలం నేరడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు కంప్యూటర్ ఆధారితంగా వెనుకబ డిన విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతుల ప్రారంభించిన విద్యాధికారి సైదా నాయక్ తదుపరి నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంలో రాబోయే విద్యా సంవత్సరం గాను అనుసరించవలసిన ప్రణాళికలను సూచించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపు కోసం కృషి చేయగలరని కోరారు. విద్యార్థుల ప్రతిభను కొనియాడారు.ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు జి రామ్ మోహన్,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయు రాలు జి మాధవి పాఠశాల ప్రధానోపాధ్యా యులు వి నాగరాజు, ఉపాధ్యాయులు హేమలత,రంగా రామలింగయ్య, లింగస్వామి, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు భద్రపరిచిన గోదాం వద్ద భద్రతను నిరంతరం కొనసాగించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ మార్చి 15(ప్రజాజ్యోతి ప్రతినిధి):** ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు భద్రపరిచిన గోదాం వద్ద భద్రతను నిరంతరం కొనసాగించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. ప్రతినెల ఈవీఎం గోదాం తనిఖీలో భాగంగా శనివారం ఆమె రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈవీఎం గోదామును తనిఖీ చేశారు. వారి సమక్షంలోనే ఈవీఎం గోదాం సీల్ తెరిపించి లోపల భద్రపరిచిన ఈవీఎంలను తనిఖీ చేశారు. ఎప్పటిలాగే భద్రత నిరంతరం ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, తదితరులు జిల్లా



కలెక్టర్ వెంట ఉన్నారు.

# క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం,ఆటో పట్టివేత

**మిర్యాలగూడ, మార్చి 15,( ప్రజాజ్యోతి):**



మిర్యాలగూడ మండలం లోని నంది పహాడ్ వద్ద ఆటోలో తరలిస్తున్న మూడు క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ ఎస్సై లక్ష్మయ్య శనివారం తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లా పిడుగురాళ్ల కు చెందిన కట్టా శ్రీనివాసరావు వాటర్ ట్యాంక్ తండా, చుట్టుపక్కల గ్రామాలలో లబ్ధిదారుల నుండి తక్కువ ధరకు ప్రజా పంపిణీ బియ్యాన్ని కొనుగోలు చేసి, ఎక్కువ ధరకు అమ్ముకునేందుకు ఆటోలో తరలిస్తుండగా శుక్రవారం రాత్రి పెట్రోలింగ్ చేస్తున్న పోలీసుల కంటపడటంతో ఆటో ని, నిందితుడిని, బియ్యాన్ని అదుపులోకి తీసుకొని స్టేషన్ కు తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ఓటరూ జాబితా తయారీలో మార్పులు, చేర్పులకు రాజకీయ పార్టీలు ఎన్నికల సంఘానికి సహకరించాలి

## అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్



**నల్గొండ మార్చి 15(ప్రజాజ్యోతి ప్రతినిధి)** పారదర్శక, స్వచ్ఛమైన ఫోటో ఓటరూ జాబితా తయారీలో భాగంగా నిరంతర మార్పులు, చేర్పుల విషయంలో రాజకీయ పార్టీలు ఎన్నికల సంఘానికి సహకరించాలని అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ కోరారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఓటరూ జాబితా తయారీలో ఎప్పటికప్పుడు వస్తున్న మార్పులు, చేర్పులు, తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలన్న ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అనుమతితో శనివారం ఆయన తన చాంబర్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. అన్ని రాజకీయ పార్టీలు బూత్ స్థాయి ఏజెంట్లను వెంటనే నియమించాలని అదనపు కలెక్టర్ కోరారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో కలిపి 1812 పోలింగ్ కేంద్రాలు ఉండగా, ఒక్కో పోలింగ్ కేంద్రానికి ఒక ఏజెంట్ చొప్పున రాజకీయ పార్టీలు ఏజెంట్లను నియమించినట్లయితే ఓటరూ జాబితా తయారీ సందర్భంగా ఎలాంటి తప్పులు లేకుండా, స్వచ్ఛమైన ఓటరూ జాబితాను తయారు చేయవచ్చని, అందువల్ల ఈ అంశంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి తక్షణమే బూతు స్థాయి ఏజెంట్లను నియమించాలని కోరారు. అలాగే పెండింగ్ లో ఉన్న ఫారం- 6,7,8 లన్నింటిని ఈనెల 21లోపు పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ విషయంలో రాజకీయ పార్టీలు సైతం సహకరించాలని కోరగా, ఓటరు జాబితా సవరణపై స్వీకరించిన వివిధ రకాల ఫారాల పరిష్కారంలో ప్రత్యేకించి చనిపోయిన, ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి మారిన ఓటర్ల పేర్లను జాబితా నుండి పూర్తిగా తొలగించాలని రాజకీయ పార్టీల ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశం మేరకు దీనిపై తగు చర్య తీసుకుంటామని అదనపు కలెక్టర్ వారికి తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా పెండింగ్లో ఉన్న ఫారాలు,బూతు స్థాయి ఏజెంట్ల నియామకం,తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సమావేశానికి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరఫున అశోక్, బిఆర్ఎస్ తరఫున పిచ్చయ్య, బిజెపి నుండి లింగస్వామి, సిపిఎం నుండి నర్సిరెడ్డి, ఎంఐఎం పార్టీ నుండి రజివుద్దీన్, ఆమ్ ఆద్మీ పార్టీ తరఫున హన్ని, నల్గొండ ఆర్డిఓ అశోక్ రెడ్డి, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# మీలో ఎవరు చీరమణి విన్నర్ వంకాయల స్వాతి

## పది వేలు ప్రైజ్ మనీ గెలుచుకున్న వంకాయల స్వాతి

**కోదాడ టౌన్, మార్చి 15 (ప్రజా జ్యోతి):**



కోదాడ పట్టణంలోని జీవి మాల్ నిర్వాహకులు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మీలో ఎవరు చీర మణి కాంపిటేషన్ నిర్వహించారు. పోటాలంగా వేడుకగా పోటా పోటీగా జరిగినయి ఈ పోటీల్లో కోదాడకు చెందిన వంకాయల స్వాతి అత్యుత్తమ ప్రతిభతో మీలో ఎవరు చీర మణి కాంపిటీషన్లో విన్నర్ గా నిలిచారు కాగా శనివారం విజేతకు జీవి మాల్ యాజమాన్యం పదివేల రూపాయల ప్రైస్ మనీ అందించి అభినం దించారు ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు పబ్బ గీత, యధారాణి, ఈ కార్యక్రమంలో స్ఫూర్తి కిట్టి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఐదుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్

**మిర్యాలగూడ, మార్చి 15,( ప్రజాజ్యోతి):** మిర్యాలగూడ మండలం లోని జంకుతండా శివారు లో ఇండస్ట్రియల్ ఏరియా లోని నిర్మాణుశ్య ప్రదేశం లో పేకాట ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకున్నట్లు రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య తెలిపా రు. నమ్మదగిన సమాచా రం తో సిబ్బందితో దాడి చేయగా కొందరు వ్యక్తులు డబ్బులు పెట్టి అందర్ బహార్ పేకాట ఆడుతుండ గా పట్టుకున్నట్లు తెలిపా రు. నిందితుల వద్ద 3500 నగదు, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# భీమ్ దీక్షకు తరలిన కోదాడ స్వేరోలు



**కోదాడ టౌన్ ,మార్చి 15 (ప్రజా జ్యోతి):**
స్వేరోస్ నెట్వర్క్ ప్రతిష్ఠాత్మకంగా భావించి జ్ఞానం కోసం చేసే భీమ్ దీక్ష ప్రారంభ సభ కు కోదాడ నుండి శ్రేణులు భారీగా తరలి వెళ్లారు.నేలకొండపల్లి బౌద్ధ రామ వద్ద జరిగిన ఈ ప్రారంభ సభకు సుప్రీం స్వేరో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారితో పాటు రాష్ట్రం నలుమూలల నుండి స్వేరోలు భారీగా తరలివచ్చినట్లు రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ చెరుకుపల్లి కిరణ్ తెలిపారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల జన్మదినాలు మార్చి 15 నుండి ఏప్రిల్ 14 వరకు గల ఈ మాసాన్ని స్వేరోలు పవిత్ర మాసంగా భావించి నియమనిష్ఠలతో ప్రతిరోజు ఉదయం ఐదు గంటలకు లేచి 30 నిమిషాల పాటు ఎక్సర్సైజ్ చేసి ఆ తర్వాత గంటపాటు పుస్తకం పట్టణం చేయడం జరుగుతుందని ,అంతేకాక ఈ పవిత్ర మాసంలో ఏడు రకాల కార్యక్రమాలురాష్ట్రం లోని వివిధ ప్రాంతాలలో జరుగుతాయని తెలిపారు..ఆ కార్యక్రమాలు జ్ఞానముగ్గులు ,పల్లెనిద్ర, ఆరోగ్య జాతర, భీమ్ మండపం, స్వేరోస్వర సునామి, చివరిగా భయదహనంతో పాటు భీమ్ దీక్ష చివరి భారీ బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు..భీమ్ దీక్ష ప్రారంభ సభ విజయవంతం చేయడానికి కృషి చేసిన ప్రతి స్వేరోకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు..కార్యక్రమంలో స్వేరోస్ జిల్లా కమిటీ వీరస్వామి నాగార్జున పుల్లయ్య విజయనిర్మల జ్యోతి రాణి పాముల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో మహిళా కాంగ్రెస్‌ను బలోపేతం చేస్తాం

**మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదులో రాష్ట్రంలో మూడోస్థానం**

**జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి**

**నల్లగొండ మార్చ్ 15 (ప్రజాజ్యోతి)**
రాజకీయాలలో మహిళలను ముందంజలో ఉంచేందుకు జిల్లాలో మహిళా కాంగ్రెస్ ను మరింత బలోపేతం చేసి విధంగా పనిచేస్తున్నామని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి అన్నారు. శనివారం నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగిన మహిళా కాంగ్రెస్ రివ్యూ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ.. మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదులో జిల్లా మూడో స్థానంలో ఉందని తెలిపారు. మహిళా కాంగ్రెస్ లో కష్టపడి పనిచేసిన వారికి ఇప్పటికే రాష్ట్ర, జిల్లాస్థాయి కమిటీలలో చోటు కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. మరికొందరికి త్వరలోనే అవకాశం కల్పించడం జరుగుతుందని అన్నారు. మహిళలను రాజకీయంగా చైతన్యవంతం చేసి సభ్యత్వం ఇచ్చేందుకు మెంబర్ షిప్ డ్రైవ్ చేపడుతున్నట్టు పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందే విధంగా మహిళా కాంగ్రెస్ కృషి చేయాలని కోరారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఏ కార్యక్రమాలు ఇచ్చిన విజయవంతం చేసే దిశగా పనిచేయాలని కోరారు. చట్టసభలలో మహిళలకు 33% రిజర్వేషన్ ను అమలు చేస్తామని చెప్పి ఇంతవరకు అమలు చేయలేదని అన్నారు. దీనిపై త్వరలో మహిళా కాంగ్రెస్



ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. ఇప్పటికైనా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం మహిళలకు చట్ట సభలలో 33% రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షు రాలు నిర్మలారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రజిత, కార్యదర్శి శ్రీలత రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శులు జానకి, కందిమల్ల నాగమణి రెడ్డి, ఉపాధ్యక్షురాలు సుజాత, చింతపల్లి సదాలక్ష్మి, కార్యదర్శి జక్కలి లలిత,పట్టణ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య, సూరెడ్డి సరస్వతి, స్వరాజ్యలక్ష్మి , రుద్రమ్మ, నిర్మల, నవనీత, స్వరూపారెడ్డి, లింగమ్మ, కారింగు పల్లవి, లలిత, పందిరి రాధా, ఏ పద్మ, పావని, పరమేశ్వరి, సిహెచ్ .రంగమ్మ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో ప్రజల ప్రాణాలు...పట్టించుకోని అధికారులు

**సిపిఎం పార్టీ మండల పట్టణ కార్యదర్శులు దుబ్బాక జగన్**




**భూదాన్ పోచంపల్లి, మార్చి 15 (ప్రజాజ్యోతి)**
ప్రమాదకరమైనటువంటి గుంతలు ఉండటం వల్ల ప్రమాదంలో ప్రజల ప్రాణాలు ఉన్నాయని సిపిఎం పార్టీ మండల పట్టణ కార్యదర్శులు దుబ్బాక జగన్ కోట రామచంద్రారెడ్డి లు అన్నారు. శనివారం రోజున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీలోని రేవనపల్లిలో ప్రమాదకరంగా ఉన్న మూలమలుపును సందర్శించి వారు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోచంపల్లి మండల కేంద్రం నుండి వివిధ గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి రేవనపల్లి వద్ద మూలమలుపు ఉండి ఇరువైపులా చాలా ప్రమాదకరమైనటువంటి గుంతలు ఉండటం వల్ల ఇప్పటికే అనేక ప్రమాదాలు జరిగి ప్రయాణికులు గాయాలపాలైనారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం సంబంధిత అధికారులు ఎప్పుడు కూడా రోడ్డును పరిశీలించి మరమ్మత్తులు చేపట్టిన దాఖలాలు లేవని అక్కడనుండి వెళ్లాలంటే దగ్గరకు ఏ వాహనం ఎప్పుడు వస్తుందో తెలియకుండా ఒకవైపు మూలమలుపు వద్ద చెట్లు మరోవైపు గుంతలు ఉండి మరో ఇరువైపులా మూసి కాలువ వాహనం చేజారితే కాల్వలో ఉంటారని వాపోయారు. వెంటనే అధికారులు స్పందించి గుంతల మాయమైన రోడ్లను మరమ్మతులు చేపట్టి ముల మలుపు వద్ద ఉన్న చెట్లను తొలగించి రోడ్డు వెడల్పును చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు మండల కమిటీ సభ్యులు నోముల కృష్ణారెడ్డి అశోకు పట్టణ కమిటీ సభ్యులు బుగ్గ లక్ష్మయ్య వడ్డేపల్లి యాదగిరి, పొన్నమోని కృష్ణ, అనసూయ, అలి, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.


## నడిగూడెం పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ



**నడిగూడెం, మార్చి 15,(ప్రజాజ్యోతి):**
నడిగూడెం పోలీస్ స్టేషన్ ను ఇటీవల జిల్లాకు నూతన ఎస్పీగా వచ్చిన కె నరసింహ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ దస్త్రాలను, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.కేసుల పని మీద స్టేషన్ కు వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, అందుబాటులో ఉండి సేవలందించాలని సిబ్బందికి సూచించారు.వారితో వెంట మునగాల వలయాధికారి రామకృష్ణారెడ్డి, నడిగూడెం,మునగాలఎస్ఐ లు అజయ్ కుమార్, ప్రవీణ్ కుమార్, ఏఎస్ఐలు మన్సూర్, జగన్నాథం, హెడ్ కానిస్టేబుల్ లావణ్య, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## సాంకేతిక విద్య ల్యాబ్‌ను ప్రారంభించిన ఎంఈఓ

**నడిగూడెం, మార్చి 15, ప్రజా జ్యోతి:**



నడిగూడెం మండలంలో వల్లాపురం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో ఏ ఎల్ ఏ ఎక్స్ ఎల్ ద్వారా సాంకేతిక విద్యను అందించేందుకు పైలెట్ ప్రాజెక్టు కింద శాంక్షన్ అయిన ల్యాబ్ లను మండల విద్యాధికారి బి ఉపేందర్ రావు శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీపీసీ చైర్మన్ వట్టికూటి సౌజన్య కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయులు జి.పద్మావతి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వనమా సత్యనారాయణ, సనత్ కుమార్, సిఆర్పి గురుస్వామి, పాఠశాల ఉపాధ్యాయులు కరుణలత, నాగరాజు, మధుసూదన్ రెడ్డి, శ్రీలక్ష్మి,సుబ్బారావు, శంకర్, కోటిలింగం శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

### చర్యలు మొదలుపెట్టిన

# మున్సిపల్ అధికారులు

### రిలయన్స్ బంకు సహా పలు షాపులు సీజ్

**మిర్యాలగూడ, మార్చి 15,( ప్రజాజ్యోతి):**




ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నోటీసులకు స్పందించని మొండి బకాయి దారులపై శనివారం చర్యలకు ఉపక్రమించారు మున్సిపల్ అధికారులు . కమిషనర్ ఎం. డి. యూసుఫ్ ఆధ్వర్యంలో పట్టణంలోని రిలయన్స్ పెట్రోల్ బంక్ సహా పలు షాపులు, కళాశాలపై చర్యలు చేపట్టారు. హనుమాన్ పేట ఫ్లైఓవర్ సమీపంలో ఉన్న రిలయన్స్ బంక్ గత మూడేళ్లుగా పన్ను చెల్లించకపోవడంతో 1,42,516 రూపాయలు బకాయిలు పేరుకు పోయాయి. ఎస్బిఐ కాంప్లెక్స్ లో 15 షాపులు, మూడు బ్యాంకులు, హాస్టల్లు, కళాశాలలు,స్కిల్ డెవలప్మెంట్ ఇన్స్టిట్యూషన్లు, మొత్తంగా 13 లక్షల 23వేల 550 రూపాయలు బకాయిలు ఉన్నట్లు తెలిపారు. పది రోజుల క్రితమే సదరు సంస్థలకు రెడ్ నోటీసులు అందజేసినట్లు కమిషనర్ యూసుఫ్ తెలిపారు. మిర్యాలగూడ పట్టణంలో 100 దుకాణాలు రెడ్ జోన్ లో ఉన్నట్లు తెలిపారు. వారందరికీ ఇప్పటికే నోటీసులు జారీ చేయడం అయిందని, ఈనెల 31 లోపు పన్ను బకాయిలు చెల్లించకుంటే ఆయా షాపులు సంస్థలను జప్తు చేయనున్నట్లు హెచ్చరించారు. ఆయన వెంట పలువురు మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

### ప్రభుత్వం అందిస్తున్న పథకాలను రైతులు
## సద్వినియోగం చేసుకోవాలి : ఉమారాణి

నడిగూడెం ,మార్చి 15, ప్రజా జ్యోతి:



జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా ప్రభుత్వ అందిస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శి ఎలక ఉమారాణి అన్నారు. శనివారం నడిగూడెంలో ఎంఎన్ ఆర్‌ఈజీఎస్ నిధులు 70 వేల రూపాయలతో నిర్మిస్తున్న పశువుల కొట్టములను పంచాయతీ కార్యదర్శి శనివారం పరిశీలించారు. నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని నిర్వాహకులకు సూచించారు. వారితో పాటు ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ ఉన్నారు.

## ఆమనగల్లు జాతరలో సందడి చేసిన ఎమ్మెల్యే



మిర్యాలగూడ, మార్చి 15,(ప్రజాజ్యోతి):
మిర్యాలగూడ నియోజకవర్గంలోని వేములపల్లి మండలం ఆమనగల్లు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి జాతరలో శనివారం స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) సందడి చేశారు. ప్రతి ఏటా అనవైతిగా నిర్వహించే జాతర మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే సరదాగా కబడ్డీ ఆటలో పాల్గొన్నారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించిన ఆయన స్థానిక నాయకులు భక్తులతో కలిసి పాటలకు నృత్యాలు చేశారు. క్రీడా పోటీలను గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. జాతర మహోత్సవంలో ఎమ్మెల్యే అన్ని తానై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు, పీసీసీ సభ్యుడు చిరుమర్రి కృష్ణయ్య, ధీరావత్ స్కైలాబ్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ కోల సైదులు , మండల పార్టీ అధ్యక్షుడు కాంతారెడ్డి, బంటు చొక్కయ్య, మేక మాణిక్యం, వల్లంపట్ల అబ్రహం,కాంగ్రెస్ నాయకులు,బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## పన్ను బకాయిల పై మున్సిపల్ కొరఢా

### ప్రాపర్టీ సీజ్ చేసిన మున్సిపల్ అధికారులు

హాలియా,మార్చి15(ప్రజా జ్యోతి)



ప్రభుత్వ నిబంధనల ప్రకారం మున్సిపల్ కేంద్రంలో బకాయిలు చెల్లించని యజమా నులపై హాలియా మున్సిపాలిటీ అధికారులు కొరఢా ఝులిపిం చారు. హాలియా పట్టణంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి గాను మున్సిపల్ వార్డుల్లో అధికారులు ఇప్పటికే ఇంటి పన్నులు నల్ల పన్నులు వసూలు చేస్తున్నారు.ఇందులో భాగంగా హాలియాలోని జాజం వెంకటేశ్వర్లు అనే యజమాని గత రెండు సంవత్సరాలుగా తమ ఇంటి పనులు రూ.84470 లుగా బకాయి ఉన్నారు.కాగా మున్సిపల్ అధికారులు ఇప్పటికే సదరు యజమానికి ఇప్పటికే రెడ్ నోటీసులు అందించారు. అయినప్పటికీ యజమాని బకాయిలు చెల్లించకపోవడంతో మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి ఆదేశాల మేరకు అధికారులు శనివారం జాజం వెంకటేశ్వర్లు కు ప్రాపర్టీని సీజ్ చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈనెల చివరి లోపు బకాయిలు ఉన్న యజమానులు చెల్లించాలని లేనియెడల ఆస్తులు జప్తు చేయబడుతుందని తెలిపారు.కార్యక్రమంలో మేనేజర్ అబ్దుల్ రషీద్ పలువురు బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

# విద్యార్థులలో సామర్థ్యం పెంపు..

## డీఈవో బొల్లారం బిక్షపతి

హాలియా,మార్చి15(ప్రజా జ్యోతి)
విద్యార్థులలో దాగి ఉన్న సామర్థ్యాలను పెంపొందించేందుకు ఏ ఐ ఏ ఎక్స్ఎల్ ల్యాబ్ లు ఎంతో ఉపయోగపడతాయని నల్లగొండ జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి అన్నారు.శనివారం అనుముల మండల పరిధిలోని కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏఐఏఎక్స్ఎల్ల్యాబ్‌ను ప్రారంభించి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో అభ్యసన సామర్థ్యం పెంపొందించేందుకు జిల్లాలో 14 ప్రాథమిక పాఠశాలను ఎంపిక చేసి 3,4,5 తరగతుల విద్యార్థులకు ఇంటిగ్రేటెడ్ టెక్నాలజీ ని చదవడం రాయడం రాని,వెనుకబడిన విద్యార్థుల కోసం కృత్రిమ మేదని ఉపయోగిస్తున్నామని తెలిపారు. విద్యార్థులలో సామర్థ్యాలను పెంపొందించేందుకు ఇటీవల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు,మండల విద్యాధికారులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు.టైం టేబుల్ ప్రకారం తరగతులు నిర్వహిస్తూ ఎక్కువ మంది విద్యార్థులకు ప్రయోజనం.పొందే విధంగా చూడాలని కోరారు.కార్యక్రమంలో జిల్లా సెక్టోరల్ అధికారులు ఆర్ రామచంద్రయ్య,కే రవీందర్, ప్రధానోపాధ్యాయులు దాస.




వెంకన్న,ఏజే. నిర్మల,ఓ.సరిత ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం : సీఐ చరమంద రాజు


మఠంపల్లి మార్చి 15 (ప్రజాజ్యోతి)
సూర్యాపేట జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ నరసింహ ఐపీఎస్ సూచనల మేరకు గ్రామీణ ప్రాంతాలలో కూడా సీసీ కెమెరాల వినియోగం అందుబాటులో ఉండాలని మఠంపల్లి మండలం మంచ్య తండా గ్రామంలో సీసీ కెమెరాల ఉపయోగం గురించి హుజూర్నగర్ సీఐ చరమంద రాజు మరియు మఠంపల్లి సబ్ ఇన్స్పెక్టర్ బాబు గ్రామంలో ప్రజలకు తెలియపరచగా ఆ గ్రామంలో యువకుడు బాబు నాయక్ సీసీ కెమెరాలు అందుబాటులో ఉండటం వలన కలిగేటువంటి ప్రయోజనాలను తెలుసుకొని స్వచ్ఛందంగా తాను ముందుకొచ్చి గ్రామంలో 5 సీసీ కెమెరాలను గ్రామం మొత్తం చుట్టుముట్టే విధంగా తాను మఠంపల్లి పోలీసు వారి సూచనల మేరకు సీసీ కెమెరాలు అమర్చడం జరిగింది.ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమంద రాజు గారు మాట్లాడుతూ ఒక్కొక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని వివరించారు. గిరిజన తండా గ్రామీణ ప్రాంతాల్లో మద్యానికి మరియు గంజాయికి మరియు మానక ద్రవ్యాలకు అలవాటు పడి బానిసలుగా మారకుండా ఈ సీసీ కెమెరాల ఏర్పాటు లాంటి కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరం విరామం లేకుండా అలసిపోకుండా 24 గంటలు డ్యూటీ చేసే పోలీసులాగా పనిచేసే ఏకైక సాంకేతిక పరిజ్ఞానం సీసీ కెమెరా అని అన్నారు అంతే కాకుండా న్యాయస్థానంలో సిసి ఫుటేజ్ (సాంకేతికపరమైన సాక్ష్యాధారం) ఆధారంగానే నేరస్థులకు కచ్చితంగా శిక్షలు పడుతున్నాయి.అదేవిధంగా సీసీ కెమెరా నిఘా ఉన్నటువంటి పరిసర ప్రాంతాలలో నేరస్తులు నేరం చేయడానికి



అయినా అక్రమాలకు పాల్పడడానికైనా భయపడి పారిపోతారు.అంతేకాకుండా ప్రమాదవశాత్తు జరిగినటువంటి రోడ్డు ప్రమాదాలను ఛేదించడానికి అయినా గ్రామంలో శాంతిభద్రతలు పరిరక్షించడానికి నిఘా నేత్రాలు పోలీసు వారికి ప్రజలకు అండగా ఉంటాయి.ఈ విధంగా సీసీ కెమెరాలు ఏర్పాటుకు సహకరించినటువంటి బాబు నాయక్ ను మరియు తండా యువతను సిఐ అభినందించారు.ఈ సందర్భంగా ఎస్సై బాబు మాట్లాడుతూ సీసీ కెమెరాల వినియోగం ద్వారా అనుమానాస్పద కేసులను ఛేదించడం సులువు అవుతుంది అని అన్నారు.మంచ్యా తండా గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అవగాహన కల్పించగా వెంటనే స్పందించి బాబు నాయక్ ముందుకు వచ్చి గ్రామంలో 5 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం చాలా హర్షించదగ్గ విషయం ఇలాగే మండలంలో ప్రతి గ్రామంలో యువత పెద్దలు అందరూ ఐక్యతగా ముందుకొచ్చి సీసీ కెమెరాల ఏర్పాటు కార్యక్రమాన్ని కొనసాగిస్తే దొంగతనాలు అక్రమ రవాణా అత్యంత తొందరగా అరికట్టవచ్చు ఎస్సై బాబు చెప్పారు.అదేవిధంగా మఠంపల్లి పోలీస్ మండల ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది అని ఈ సందర్భంగా చెప్పారు.

### విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు కోల్పోయిన
## కుటుంబానికి తహసిల్దార్ ఆర్థిక సాయం

పెన్ పహాడ్ మార్చి 15(ప్రజా జ్యోతి):
మండల పరిధిలోని నూర్జాహన్ పేట గ్రామములో శుక్రవారం రాత్రి జర్పుల సైదులు తండ్రి హుస్సేన్ పూరి ఇల్లు షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు ఇంటిలోని సామాగ్రి కాలిపోయినది. విషయం తెలుసుకున్న పెన్ పహాడ్ తాహసిల్దార్ ధారావత్ లాలు నాయక్ సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ ఆదేశాల మేరకు ఇల్లు కోల్పోయిన అనాధలుగా మిగిలిన



కుటుంబ సభ్యులకు 20,000 వేల రూపాయలు మరియు 10 కేజీ ల బియ్యం తాసిల్దార్ ధారావతులాలు నాయక్ కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్తు సర్క్యూట్ లో ఇల్లు కోల్పోయిన జరుపుల సైదులు కుటుంబానికి ప్రభుత్వపరంగా కలెక్టర్ సహకారంతో అన్ని విధాలుగా ఆదుకుంటామని ఆయన అన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి - కలెక్టర్ చాంబర్ లో ఇందిరమ్మ మోడల్ ఇంటిని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**



**నల్గొండ మార్చి 15(ప్రజాజ్యోతి ప్రతినిధి):**
రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు ప్రతిష్టాత్మకంగా నిర్మించి ఇస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజ్ కుమార్ ను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు ఒక్కోటి 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ప్రతి నియోజకవర్గానికి మొదటి విడతన 3500 ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలని సంకల్పించడమే కాకుండా, మంజూరు చేసింది. ఇందులో భాగంగా వివిధ రకాల డిజైన్లతో కూడిన ఇందిరమ్మ ఇండ్ల నమూనాలను ఇదివరకే ప్రజల్లో ప్రత్యేకించి లబ్ధిదారుల అవగాహన కోసం విడుదల చేయడం జరిగింది. నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్మించిన నమూనా ఇందిరమ్మ ఇంటిని రాష్ట్ర మంత్రులు ఇటీవలే ప్రారంభించిన విషయం తెలిసిందే. అంతేకాక అన్ని మున్సిపల్ పట్టణ ప్రాంతాలు, మండల కేంద్రాలలో సైతం నమూనా ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఇదివరకే ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని, దీంతోపాటు, నమూనా ఇందిరమ్మ ఇండ్ల మోడళ్లను పంపించి జిల్లా కలెక్టర్ కార్యాలయాలలో ప్రజల అవగాహన కోసం ఏర్పాటు చేసేందుకు ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా జిల్లాకు పంపిన ఇందిరమ్మ మోడల్ ఇంటిని శనివారం తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఇందిరమ్మ ఇండ్లపై లబ్ధిదారులకు, గ్రామీణ ప్రాంత ప్రజలతో పాటు, పట్టణ ప్రాంత ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాల్సిన బాధ్యత గృహ నిర్మాణ శాఖ అధికారులపై ఉందని అన్నారు.

# గొప్ప నాయకున్ని కోల్పోయాం

**సిపిఐ(ఎం) మండల కార్యదర్శి చింతపల్లి బయన్న, మాజీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు**

**నార్కట్ పల్లి, మార్చి 15 (ప్రజాజ్యోతి):**
మండలంలో ఒక గొప్ప నాయకున్ని కోల్పోయామని మండల ప్రజలు అంత తీవ్ర ఆవేదనతో గురవుతున్నారని అన్నారు. శనివారం నార్కట్ పల్లి మండలం ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు ఆ గ్రామ మాజీ సర్పంచ్ కల్లూరి యాదగిరి 58వ జయంతిని సిపిఐ(ఎం) పార్టీ ఎల్లారెడ్డిగూడెం శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి బయన్న, మాజీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు మాట్లాడుతూ కల్లూరి యాదగిరి ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో కల్లూరి రాములు, పార్వతమ్మ దంపతులకు మొదటి సంతానంగా జన్మించారు. తండ్రి గీత కార్మికుడిగా తన కులవృత్తిని నమ్ముకుని జీవనం కొనసాగించారు. తన విద్య వ్యాసం 10వ తరగతి వరకు ఆ గ్రామం హైస్కూల్లో కొనసాగించాడు అదే స్కూల్లో విద్యార్థి సంఘం ఎన్నికలు జరుగుతే తనను ఎస్ఎఫ్ఐ స్కూల్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చదువు పూర్తయిన తర్వాత తన తండ్రికి చేదోడు వాతోడుగా నిలిచి కుల వృత్తిలో గీత కార్మికుడిగా కొన్నాళ్లు కొనసాగించాడు. అప్పటికి సిపిఎం పార్టీ ఉద్యమాలకు ఆకర్షితుడై రేగట్టే పెద్దకాశిరెడ్డి శిశువునిగా కొనసాగారు అదే తరుణంలో గ్రామంలో అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించి గ్రామ ఎంపీటీసీగా, గ్రామ సర్పంచిగాఎన్నికయ్యారు. గ్రామ సర్పంచిగా చేసే క్రమంలో అధికార పార్టీ వాళ్లు ఎన్ని ఇబ్బందులు పెట్టినా ఎదుర్కొని గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఉత్తమ సర్పంచ్ అవార్డు గ్రహీతగా గ్రామాన్ని రాష్ట్రంలోనే ముందు వరుసలో నిలిపించాడు. మళ్లీ అదే గ్రామం



నుంచి రెండోసారి ఎంపీటీసీగా గెలిచి మండల ఉపాధ్యక్షులుగా ప్రజలు పట్టం కట్టారు. జననేతగా ఎదిగిన నువ్వు నీ మరణం ప్రజలు ఇప్పటికే జీర్ణించుకోలేక పోతున్నారు నీవు మరణించొచ్చు కానీ ఇప్పటికీ ప్రజల గుండెల్లో పదిలంగా ఉన్నావు నువ్వు చేసిన సేవలు ప్రజల్లో ఎప్పటికీ ఒక చెదరని ముద్రగా నిలిచిపోయింది ధీరుడా నీ మరణం వృధా కాదు రెడ్ సెల్యూట్ కామ్రేడ్ అంటూ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు దండు రవి, కొప్పు శ్రవణ్, శాఖ కార్యదర్శిలు దండు నాగరాజు, దండు శ్రీను, సహాయ కార్యదర్శులు అంతటి సత్యనారాయణ, మాడగొని సైదులు, తన కుమారులు కల్లూరు సుందర్, కల్లూరి కిరణ్, బొంగు లింగయ్య, బొడ్డుపల్లి భాష,బొడ్డుపల్లి రాజశేఖర్, రేగటి రాజశేఖర్ రెడ్డి,కత్తుల రవి,వడ్డేపల్లి యాదయ్య, నంద్యాల మధుసూదన్ రెడ్డి,పట్ల ఎల్లయ్య, దండు శంకర్, రెడ్డి శంకర్, కొరిమి ఎల్లయ్య,దండు లక్ష్మమ్మ, వట్టిమర్తి లక్ష్మమ్మ, గంధం కృష్ణ,లింగయ్య, గ్రామ పెద్దలు,యువకులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అమర జీవి పొట్టి శ్రీరాములు పేరును తొలగించవద్దు

**తుంగతుర్తి, మార్చ్ 15, (ప్రజా జ్యోతి)**
తెలుగు విశ్వవిద్యాలయం అమరజీవి పొట్టి శ్రీరాములు పేరును తొలగించవద్దని ఆర్యవైశ్య సంఘ నాయకులు కోరారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం పొట్టి శ్రీరాములు పేరు ను తొలగించే బిల్లును అసంబ్లీ లో ప్రవేశ పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దీనివల్ల ఆర్యవైశ్యుల మనో భావాలు దెబ్బ తినే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వ చెర్య ఉందని అన్నారు ఆర్యవైశ్య



సంఘాలన్ని కలిసి ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా పోరాటానికి సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం నాయకులు తాటికొండ సీతయ్య,ఈగ లక్ష్మయ్య, పాలవరపు సంతోష్,తోట సత్యనారా యణ, గోపారపు సత్యనారాయణ, మాశెట్టి వెంకన్నఈగ నాగన్న తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ఏర్పాటు

**నార్కట్ పల్లి, మార్చి 15 (ప్రజాజ్యోతి):**
మనం స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ప్రతినిత్యం నిరుద్యోగులకు, మరియు బాట సారులకు అన్నదానం చేస్తున్న వ్యవస్థాపకులు దైద నాగరాజు తోడుగా, కీర్తిశేషులు బండారు ఎల్లయ్య కుమారుడు బండారు చంద్రశేఖర్, ప్రతి నిత్యం నీరు దాతగా ప్రకటించారు. ఈ సందర్భంగా దైద నాగరాజు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రూప్ 2లో 303వ ర్యాంక్ సాధించిన శ్రీ వైష్ణవి కార్పొరేట్ కళాశాల విద్యార్థి చాట్ల కృష్ణ వంశీ

**అభినందించిన ప్రిన్సిపాల్ మధిర మల్లేశం**




**భువనగిరి, మార్చ్ 14 (ప్రజాజ్యోతి)**
శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాల,మొదటి బ్యాచ్ ఎం ఈ సీ,విద్యార్థి,చాట్ల కృష్ణ వంశీ,గ్రూప్ -2 లో 303వ ర్యాంక్ సాధించినందుకు కళాశాల ప్రిన్సిపాల్ మధిర మల్లేశం పూల బొకే, మెమంటో అందజేసి శాలువాతో సత్కరించడం జరిగింది.ఈ సందర్బంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మా వైష్ణవి కళాశాల విద్యార్థులు.జే ఈ ఈ నీట్, ఎంసెట్,లో ఉత్తీర్ణత సాధించి పెద్ద పెద్ద ఉద్యోగాల్లోస్థిరపడి లక్షలలో జీతాలు సంపాదిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు.అదేవిధంగా పోటీ పరీక్షలు, ఏవైనా సరే తమ కళాశాల విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి ఉత్తమ ర్యాంకులను తమ సొంతం చేసుకొని అటు ప్రైవేట్ రంగంలోనూ ఇటు ప్రభుత్వ రంగంలోనూ స్థిర పడ్డారని గుర్తు చేసారు. తమ కళాశాల భువనగిరి పట్టణంలో స్థాపించిన నాటి నుండి విద్యార్థులను క్రమశిక్షణ తో కూడిన విద్యను పోటీ పరీక్షలను ఎదుర్కొని ఉద్యోగాలు ఎలా సంపాదించాలి అనేదానిపై స్పెషల్ క్లాసెస్ నిర్వహిస్తూ ముందుకెళ్తున్నామని తెలిపారు.అలాగే విద్యార్థులను గొప్పగా తీర్చిదిద్దే అనుభవజ్ఞులు మా కళాశాలలో బోధించే ఉపాధ్యాయులకు మరియు తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మున్ముందు విద్యార్థులు ఇంకా పైకి వెళ్లాలనిఉన్నతమైన ఉద్యోగాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు.మా కళాశాలలోఅడ్మిషన్లు ప్రారంభమైనవని లిమిటెడ్ సీట్ల కు మాత్రమే అవకాశం ఉందని విద్యార్థులు ముందుగానే అడ్మిషన్స్ పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాలఅధ్యాపకులు పాల్గొన్నారు.

# మొండి బకాయిల వసూలు వేగవంతం చేయాలి

**అడిషనల్ పిడి సురేష్ కుమార్**



**అనంతగిరి మార్చి 15( ప్రజా జ్యోతి)**
మహిళా సంఘాల సభ్యులు రుణాలను సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అడిషనల్ పిడి సురేష్ కుమార్ సూచించారు. మొండి బకాయిల వసూలు కోసం స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని, ఈనెల 25వ తారీకు లోపు వసూలు చేయాలని వివోలను ఆదేశించారు. అనంతగిరి మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య భవనంలో శనివారం సిసిఎస్ వివోఏఎస్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రుణాలు తీసుకున్న వారు తప్పనిసరిగా ప్రతినెల సక్రమంగా చెల్లిస్తేనే గ్రామీణ ప్రాంతాలలోని సమ భావన సంఘాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. లోన్లు సైతం మరింత అధిక శాతం పెంచుకునే అవకాశం ఉందని సభ్యులు ఈ విషయాన్ని గమనించాలని తప్పనిసరిగా బకాయిలు చెల్లించి ప్రభుత్వానికి ఆర్థికంగా తోడ్పాటును అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల ఏపిఎం లక్ష్మిపలు గ్రామాల వివోఏలు,సిసిఎస్, ఎస్ఎన్ మేనేజర్ పాల్గొన్నారు.

# గద్దె మురళికి వరల్డ్ గ్లోబల్ రాక్స్ మెకానిక్స్ పురస్కారం



**అనంతగిరి మార్చి 15( ప్రజాజ్యోతి)**
మండల పరిధిలోని వాయల సింగారం గ్రామానికి చెందిన ప్రవాసాంధ్రుడు డాక్టర్ గద్దె మురళికి అమెరికాలోని సొసైటీ ఫర్ మైనింగ్ మెటలర్జీ అండ్ ఎక్స్ ప్లోరేషన్ సంస్థ ప్రతిష్టాత్మకమైన గ్లోబల్ రాక్స్ మెకానిక్స్ అవార్డును అందించింది. భూగర్భ గనుల స్తంభాల రూపకల్పన (పిల్లర్ డిజైన్) స్థానిక ఒత్తిడి విశ్లేషణ ఇన్సిట్ (స్ట్రెస్ అనాలిసిస్ లో చేసిన ఆయన అవిరాల కృషి ప్రపంచవ్యాప్తంగా గనుల ఉత్తమ పద్ధతులను రూపొందించడంలో కీలకపాత్ర పోషించింది. 900 కు పైగా ప్రాజెక్టులను వివిధ దేశాలలో నిర్వహించి 33 పరిశోధన పత్రాలను ప్రచురించిన ఆయన గనుల భద్రత మరియు ఉత్పాదకతను మెరుగుపరచడంలో నిర్ణయాత్మక సహకారం అందించారు. 1968 నుంచి ప్రపంచవ్యాప్తంగా ఉన్న అత్యుత్తమ పరిశోధకులు మరియు వృత్తిపరులను ఈ సంస్థ గుర్తించి అంతర్జాతీయ అవార్డులను అందిస్తుంది. 2009లో వరల్డ్ యంగ్ సైంటిస్ట్ అవార్డుతో పాటు ఇంకా అనేక అంతర్జాతీయ స్థాయి అవార్డులను గద్దె మురళి అందుకున్నారు. గద్దె శివరామకృష్ణ, చాముండేశ్వరి దంపతులకు జన్మించిన గద్దె మురళి తన విద్యాభ్యాసాన్ని కొత్తగూడెం స్కూల్ ఆఫ్ మైన్స్ (ఉస్మానియా యూనివర్సిటీ)లో మైనింగ్ ఇంజనీరింగ్ తో ప్రారంభించారు. అనంతరం అమెరికా వెళ్లి ప్రపంచ ప్రఖ్యాత నిపుణుడైన డాక్టర్ పెంగ్ మార్గదర్శకంలో పిహెచ్‌డి పూర్తి చేశారు. డాక్టర్ గద్దె మురళి రాక్ మెకానిక్స్ అవార్డు గెలుచుకోవడం ప్రపంచ మేధావులలో ఒకరిగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నారు. ఇది తెలంగాణకు ప్రపంచ మైనింగ్ సమాజానికి ఎనలేని గర్వకారణం అని గ్రామస్తులు ప్రశంసించారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

**అనంతగిరి మార్చి 15( ప్రజా జ్యోతి)**
గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆ దిశగానే అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండల అభివృద్ధిలో భాగంగా 19 గ్రామ పంచాయతీలకు ఎన్ఆర్ఈజీఎస్ నుండి కోటి రూపాయలను మంజూరు చేశారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు శనివారం మండలం మొత్తానికి సంబంధించి ప్రొసీడింగ్ కాపీలను సంబంధిత నాయకులకి అందజేశారు. ఎక్కడ అభివృద్ధికి ఎమ్మెల్యే రాజీ పడడం లేదని, అడిగిన వెంటనే నిధులను మంజూరు చేస్తుందని కొనియాడారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గునుకుల గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు, మండలం



ముఖ్య నాయకులు బుర్ర పుల్లారెడ్డి, దేగ కొండయ్య, ప్రధాన కార్యదర్శి జొన్నలగడ కోటేశ్వరరావు, అమీనాబాద్ మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు, కిష్టాపురం గ్రామ శాఖ అధ్యక్షులు జ్ఞానేందర్ రెడ్డి, వాయిలసింగారం గ్రామ శాఖ అధ్యక్షులు కంటి వేణు, హనుమంతు వెంకటేశ్వర్లు, రామారావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వనికి వ్యతిరేకంగా బిఆరెస్ నిరసన

**మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిపై సస్పెన్షన్ ఎత్తివేయాలి : మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి**



**భూదాన్ పోచంపల్లి, మార్చి 15, (ప్రజాజ్యోతి)**
మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జి. జగదీశ్వర్ రెడ్డి పైన అసెంబ్లీ నుంచి సస్పెన్షన్ను ఎత్తివేయాలని మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భూదాన్ పోచంపల్లి మండల కేంద్రంలో శనివారం బిఆరెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వనికి వ్యతిరేకంగా నినాదాలు చేసి ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి ధర్నా చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అసెంబ్లీలో ప్రశ్నిస్తే ప్రభుత్వం తట్టుకోలేక అసెంబ్లీ నుంచి సెషన్ మొత్తం సస్పెన్షన్ చేయడం దారుణమని అన్నారు. ఎమ్మెల్యేను అసెంబ్లీలో మాట్లాడకుండా గొంతు నొక్కుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆరెస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి నాయకులు రావుల శేఖర్ రెడ్డి చిట్టిపోలు శ్రీనివాస్ సార బాలయ్య గౌడ్ చిలువేరు బాలనర్సింహ గునిగంటి మల్లేష్ గౌడ్ సామల మల్లారెడ్డి పిసర్ల మహిపాల్ రెడ్డి యాకరి నర్సింగ్ రావు తంతరపల్లి వెంకటేష్ గౌడ్ మన్నె పద్మరెడ్డి గోదల్ల ప్రభాకర్ సీత శ్రవణ్ కర్నాటి అంజమ్మ వేముల సుమన్ దశరథ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాన్షీరాం జయంతి వేడుకలు

**చౌటుప్పల్, మార్చి 15 (ప్రజాజ్యోతి)**
బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కాన్షీరాం జయంతి వేడుకలు చౌటుప్పల్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. బీఎస్పీ చౌటుప్పల్ మున్సిపల్ మరియు మండల శాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం లో బీఎస్పీ, బహుజన సంఘాల నాయకులు పాల్గొని కాన్షీరాం చిత్రపటానికి పూలమాల



వేసి నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల్లో రాజకీయ చైతన్యం తీసుకువచ్చేందుకు కాన్షీరాం చేసిన కృషి బి ఎస్పి, బహుజన సంఘాల నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షుడు కత్తుల పరమేష్, మండల అధ్యక్షుడు మధ రమేష్, ముస్కు ఉదయ్, గడ్డమీది బాబురావు, సుక్క సుదర్శన్, ఎర్రోళ్ల ఇస్తారి, ఎస్.డి రియాజ్ తదితరులున్నారు.

**ఉస్మానియా మెడికల్ కళాశాలకు,చెందిన వైద్య విద్యార్థులు**
**యాదాద్రి జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శిల్పిని ఆధ్వర్యంలో**

# వైద్య శిబిరం సందర్శన




**భువనగిరి,రూరల్ 15 (ప్రజాజ్యోతి)**
ఉస్మానియా మెడికల్ కళాశాల కు చెందిన 45మంది ఫైనల్ ఇయర్,వైద్య విద్యార్థులు,డాక్టర్లు,యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లోని బొమ్మల, రామారం మండలంలో,యాదాద్రి జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ శిల్పిని ఆధ్వర్యంలో,హెల్త్ క్యాంపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శిల్పిని మాట్లాడుతూ ఫ్యామిలీ,అడాప్టాటిబాన్ కార్యక్రమం లో పాల్గొని ప్రతి సభ్యుడు,5 ఇండ్లను సందర్శించారు. అదేవిధంగా డాక్టర్లను దేవుళ్ళుగా కొలిచే ప్రజలకు మంచి వైద్యం అందించాలని కోరారు. అలాగే పి హెచ్ సీ లో,రికార్డులను తనిఖీ చేసారు. అందరు సమయపాలన పాటించి విధులకు హాజరుకావాలని కోరారు. రోగుల నుండి ఎటువంటి ఫిర్యాదులు వచ్చిన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో డాక్టర్లు,ఆశా వర్కర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చెస్ లో ప్రపంచ రికార్డును తిరగరాయనున్న ఐదవ తరగతి విద్యార్థి గుండా కార్తికేయ

**నేడు యాద్గార్ పల్లిలో నోబుల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ కార్యక్రమం**
**ముఖ్య అతిథులుగా బీసీ కమిషన్ సభ్యుడు తిరుమలగిరి సురేందర్, ఎమ్మెల్సీ కే.శంకర్ నాయక్**



**మిర్యాలగూడ, మార్చి 15,( ప్రజాజ్యోతి):**
చదరంగంలో 180 బోర్డులపై వేగవంతంగా పావులు కదుపుతూ 5334 ప్రాబ్లమ్స్,కాంబినేషన్స్ %డ% గేమ్స్ ఇన్ లాస్ట్ పొల్గార్ లో బుక్ పజిల్స్ పరిష్కరించడంలో ప్రపంచ రికార్డును నెలకొల్పను న్నాడు ఐదవ తరగతి విద్యార్థి చిన్నారి గుండా కార్తికేయ. ఆదివారం మిర్యాలగూడ మండలం యాద్గార్ పల్లి లోని ఎస్ ఎన్ డి ఫంక్షన్ హాల్ లో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన "నోబుల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ "ఫాస్టెస్ట్ చెక్ మీట్ సాల్వేర్ అనే పేరిట కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి బీసీ కమిషన్ సభ్యుడు తిరుమలగిరి సురేందర్, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ లు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. ఈ కాంపిటీషన్లో గతంలో ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు మనవడు, మంత్రి లోకేష్ తనయుడు నారా దేవాన్ష్ 175 బోర్డ్ ల పై చెక్మేట్లను 11.59 నిమిషాలలో పూర్తి చేసి ప్రపంచ రికార్డు సాధించాడు. దాన్ని బ్రేక్ చేసేందుకు ఐదో తరగతి చదువుతున్న పదేళ్ల కార్తికేయ ప్రయత్నించ నున్నాడు. డైమండ్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతూ కోచ్ ఇంటర్నేషనల్ క్రీడాకారిణి మాశెట్టి దివ్య శ్రీ పర్యవేక్షణ లో చదరంగంలో నైపుణ్యం సాధించాడు. తనప్రతిభను నిరూపించుకునేందుకు డైమండ్ చెస్ అకాడమీ సహకారంతో ప్రపంచ రికార్డును తిరగరాసేందుకు కుతూహలంగా ఉన్నాడు.

## పిల్లల్లో అభ్యసన, సామర్థ్యాలు పెంపుదలే లక్ష్యంగా

# కృత్రిమ మేధ పనిచేస్తుంది : ఎంఈఓ చత్రు నాయక్



**గరిడేపల్లి,మార్చి 15(ప్రజా జ్యోతి):**
పిల్లల్లో అభ్యసన,సామర్థ్యాలు పెంపుదలే లక్ష్యంగా కృత్రిమ మేధ పనిచేస్తుందని ఎంఈఓ చత్రు నాయక్ అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలో మూడు గ్రామాల ప్రాథమిక పాఠశాలలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కి ఎంపికైనట్లు తెలిపారు. 3,4,5 వ తరగతి విద్యార్థులకు కృత్రిమ మేధ (ఎ ఐ)ల్యాబ్ ప్రారంభించటం జరిగింది.వెలిదండ, రాయినిగూడెం, గానుగ బండ ప్రాథమిక పాఠశాలలు ఎంపిక అయ్యాయని వాటికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఎఐ శిక్షణ తరగతులు ప్రారంభిస్తున్నామన్నారు. గ్రామానికి పదిమంది విద్యార్థులతో మూడు గ్రామాలు కలిపి 30 మంది విద్యార్థులతో 30 కంప్యూటర్లు ప్రారంభించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో కీతవారిగూడెం హెచ్ఎం సువర్ణ,ప్రధానోపాధ్యాయులు కే.కనకయ్య,జిహెచ్ఎం నాగమణి,పిచ్చయ్య, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఎం.చంద్రయ్య,బి.పద్మ కె.బాల సైదిరెడ్డి,ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎమ్స్ సీనియర్ ఉపాధ్యాయులు జానకిరామ్ రెడ్డి,సిహెచ్ వెంకటేశ్వరరావు, సిఆర్పిలు ఆర్.రామకృష్ణ,జి వెంకటేశ్వర్లు,రిటైర్డ్ టీచర్ పోటు రామారావు, విద్యార్థులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు పేరును తొలగించొద్దు

### గ్రేటర్ వాసవి క్లబ్ అధ్యక్షుడు గెల్లి సతీష్ కుమార్



**గరిడేపల్లి,మార్చి15,(ప్రజా జ్యోతి):**
తెలుగు యూనివర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరును తొలగించొద్దని గ్రేటర్ వాసవి క్లబ్ అధ్యక్షుడు గెల్లి సతీష్ కుమార్ డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన గరిడేపల్లిలో శనివారం ఆయన విలేకరుల మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఏ ప్రాంతానికో, రాష్ట్రానికో చెందిన వ్యక్తికాదని దేశం గర్వించదగ్గ మహానాయకుడన్నారు. భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆద్యుడేకాక స్వాతంత్రోద్యమంలో చురుగ్గా పాల్గొని మహాత్మాగాంధీ నుంచి ప్రశంసలు అందుకున్న విషయాన్ని గుర్తుచేశారు. తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగించి సురవరం ప్రతాపరెడ్డి పేరును పెట్టాలని రేవంత్ సర్కార్ నిర్ణయించడాన్ని తెలుగు భాషాభిమానులు తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణకు సురవరం ప్రతాపరెడ్డి అందించిన సేవల జ్ఞాపకార్థం వేరే ఏదైనా కొత్త ప్రాజెక్టు ఆ పేరు పెట్టి సుముచిత గౌరవం కల్పించాలని సూచించారు. తెలుగు భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కావాలని 58 రోజులు అమరణ నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలను సైతం అర్పించిన మహాపురుషుని పేరు మారుస్తూ అసెంబ్లీలో సవరణ చేసి బిల్లు పెట్టడంపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని ఆయన కోరారు.పొట్టి శ్రీరాములు పేరు మార్పుపై ఆర్యవైశ్యుల మనోభావాలు దెబ్బతినే అవకాశం ఉన్నందున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ చూపి బిల్లు ఆమోదమును ఉపసంహ రించుకోవాలని కోరారు.

# పోలీసుల పేరిట బంగారు దుకాణాల యజమానులకు టోకరా

**-నలుగురు నిందితుల అరెస్ట్**

**-2 మోటార్ సైకిళ్ళు, 4 సెల్ ఫోన్ లు 24,900/-రూపాయల నగదు స్వాదీనం**

**హుజూర్ నగర్ మార్చి 15 (ప్రజా జ్యోతి)**
నకిలీ పోలీసుల పేరిట బంగారు దుకాణ యజమానులకు టోకరా కొట్టిన ఘటన హుజూర్ నగర్ పట్టణంలో చోటుచేసుకుంది. హుజూర్ నగర్ సిఐ చరమంద రాజు, ఎస్సై ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండ జిల్లాకు చెందిన చింతలచెర్వు ప్రశాంత్,షేక్ ఇర్ఫాన్,షేక్ వాజీద్,చింతలచెర్వు అక్షిత్ కుమార్ లు చెడు అలవాట్లకు అలవాటు పడి, ఈజీగా డబ్బులు సంపాదించలానే ఉద్దేశ్యంతో గత సం.రం నుండి గూగుల్ లో ఎస్సై ఫోటోలు డౌన్ లోడ్ చేసుకొని ఆ ఫోటో ను ట్రూ కలర్ డిపి గా పెట్టుకొని, గూగుల్ మ్యాప్ నందు బంగారం షాప్ ల వివరాలు, యాజమానుల వివరాలు సేకరించి, నిర్మానుష ప్రాంతాలకు వెళ్ళి, వారు పోలీసుల మని,కొంతమంది దొంగలను పట్టుకున్నామని మీ బంగారం షాప్ నందు దొంగలించిన బంగారం అమ్మినారు. అట్టి బంగారం మీ నుండి రికవరీ చెయ్యాలి, లేకపోతే కేసు పెట్టి జైల్ కు పంపుతామని బెదిరించి వారి నుండి డబ్బులు ఫోన్ పే చేపించుకుంటున్నారు. అదేవిదంగా ఈనెల ఒకటో తేదీన తిరుమలగిరి గ్రామానికి చెందిన శివ కుమార్ అను జ్యువాలరి షాప్ యజమానికి ఫోన్ చేసి లక్ష రూపాయలు ఫోన్ పే చెయ్యమని కోరగా అతను భయపడి 52,000/-రూపాయలు పంపినాడు. అదేవిదంగా ఈనెల 8వ తారీఖున హుజూర్ నగర్ పట్టణానికి చెందిన శ్రీనిధి జ్యువాలరి షాప్ యజమాని అగు తుడిమల్ల నవీన్ కుమార్ కు ఫోన్ చేసి డబ్బులు డిమాండ్ చేయగా దుకాణ యజమాని



10,000 ఫోన్ పే చేసి నిందితులపై అనుమానం వచ్చి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ ముత్తయ్య కేసు నమోదు పరిచి, పరిశోధన ప్రారంబించారు. శనివారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఎస్ఐ సిబ్బందితో గోపాలాపురం గ్రామశివారులో వాహనాలు తనిఖీ చేస్తుండగా నలుగురు నేరస్తులు రెండు మోటార్ సైకిళ్లపై కోదాడ వైపు వెల్లుచుండగా పట్టిబడి చేసి విచారించగా వారు వారి తప్పును ఒప్పుకోగా, వారిని అరెస్టు చేసి 2 మోటార్ సైకిళ్ళు, 4 సెల్ ఫోన్ లు 24,900/-రూపాయల నగదు స్వాదీన పరుచుకొని కోర్ట్ నందు ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో సుదర్శన హోమం, తెప్పోత్సవం

### కనుల పండువగా శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు



**భూదాన్ పోచంపల్లి, మార్చి 15 (ప్రజాజ్యోతి)**
పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రోజు శాస్త్రోక్తంగా సుదర్శన హోమము తెప్పోత్సవం కార్యక్రమం రావుల మోహన్ రెడ్డి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ అంకం వినోద్ ధర్మకర్తలు మోటె మహేష్, కుసుమ వెంకటేశం, చేరాల సుధీర్ కుమార్, గోశిక శివకుమార్, వేశాల మురళి, జినుకల కుమార్, కూరపాటి బాబు, మూషం శ్రీను, సకినాల నాగయ్య, చెరుకు శ్రీకాంత్ గౌడ్, గుణిగంటి సుభాష్ గౌడ్, బోడ సత్యనారాయణ, పెద్దల ముత్యాలు, చేరాల శ్రీకాంత్, సైదుగాని రాములు, కోట మహేందర్ రెడ్డి, బత్తుల బాలాజీ, చేరాల మహేందర్, పొనమోని కావ్య, శెట్టి మణికుమార్, వంగూరి బాలకృష్ణ, జినుకల శ్రీకాంత్, పాపని ముత్యాలు భక్తులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత..

**చింతలపాలెం మార్చి 15 (ప్రజాజ్యోతి):**



ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను శనివారం చింతలపాలెం పోలీసులు పట్టుకున్నారు. చింతలపాలెం ఎస్ఐ అంతిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం సింగారం వాగు నుండి దొండపాడు గ్రామానికి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారన్న సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించగా ఇసుకను అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్ (ఏపీ 07 టివిన్ 0514) ను దొండపాడు లో పట్టుకున్నారు. సరైన అనుమతులు లేకపోవడంతో ట్రాక్టర్ డ్రైవర్ పేరు పందుల వినోద్ కుమార్ అదుపులోకి తీసుకుని, వాహనాన్ని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై అంతిరెడ్డి తెలిపారు. ఇసుకను అక్రమంగా తరలిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని, వారు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని అన్నారు.

# వద్దెబోయిన గోపి మృతి బాధాకరం

### మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**అనంతగిరి మార్చి 15( ప్రజా జ్యోతి)**



గోండ్రియాల గ్రామానికి చెందిన వద్దెబోయిన గోపి మృతి బాధాకరమని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.శనివారం గ్రామంలో గోపి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.గోపి కుటుంబ సభ్యులను పరామర్శించి,అధైర్య పడవద్దని అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల భూపాల్ రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ ఎన్.ఉషారాణి, హనుమంతరావు, సీనియర్ నాయకులు కలవకుంట్ల బిక్షమయ్య, హనుమంతరావు,శ్రీరామ్,గోపిరెడ్డి,చిన్న వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తి పన్ను బకాయిలలో వడ్డీ రాయితీ ఇవ్వాలి

**జిహెచ్ఎంసి తరహా అన్ని మున్సిపాలిటీలలో అమలు చేయాలి**

**- మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ డబ్బికార్ మల్లేష్**

**మిర్యాలగూడ, మార్చి 15,( ప్రజాజ్యోతి):** మున్సిపల్ ఆస్తి పన్ను బకాయిల వసూళ్ల లో వడ్డీ మాఫీ ఇవ్వాలని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సీపీఎం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది మార్చి నెలలో ఆస్తిపన్ను వసూళ్ళను వేగవంతం చేస్తుందని ఆ సమయంలో వడ్డీ రాయితీ ఇస్తూ పేద మధ్యతరగతి ప్రజలకు వెసులుబాటు కల్పిస్తుందన్నారు. ప్రస్తుతం జిహెచ్ఎంసి లో వడ్డీ పై 90 శాతం మాఫీ ఇచ్చారని, రాష్ట్రంలో మిగిలిన అన్ని మున్సిపా లిటీలలో వడ్డీ మాఫీ ఇవ్వ డం లేదన్నారు.ఆస్తి పన్ను వసూలు కోసం మున్సిపల్ అధికారులు పట్టణ ప్రజలను బలవంతం చేస్తున్నారని దీనివల్ల పేద మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్తి పన్ను వడ్డీలో 90 శాతం రాయితీ ఇచ్చినట్లయితే ఎక్కువ మంది ప్రజలు ఆస్తి పన్ను చెల్లింపుకు ముందుకు వస్తారన్నారు. గతంలో వడ్డీ రాయితీ



ఇవ్వడం వలననే పెద్ద మొత్తంలో ఆస్తి పన్ను వసూలు అయిందని గుర్తు చేశారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావే శాలు జరుగుతున్నం దున దీనిపై చర్చించి రాష్ట్రంలో అన్ని మున్సిపాలిటీలలో ఆస్తిపన్నుపై వడ్డీ రాయితీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు రవి నాయక్, డా.మల్లు గౌతమ్ రెడ్డి,పరుశు రాములు, తిరుపతి రామ్మూర్తి, లక్ష్మీ నారాయణ, బాషా తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

**నిడమనూరు,మార్చి 15(ప్రజాజ్యోతి):** నిడమనూరు మండలంలోని ఇండ్లకోటయ్య గూడెం గ్రామానికి చెందిన సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు రామకృష్ణ కుమారుడు బీర్ల ప్రశాంత్ ఇటీవల అనారోగ్య కారణాల చేత మృతిచెందాడు. దీంతో శనివారం నాగార్జున సాగర మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ యాదవ్ మృతుడు బీర్ల ప్రశాంత్ ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు సత్యపాల్, నాయకులు బోల్లం సైదులు, మెరుగు రామలింగం, రవి, బైరెడ్డి సత్యనారాయణ రెడ్డి, యుగేందర్ రెడ్డి, పిల్లి రాజు యాదవ్,



బోమ్ము శివ, శ్రవణ్, పోకల శివ. వర్మ తదితరులు పాల్గోన్నారు.

## స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ముగింపు వేడుకలు




**నల్గొండ మార్చ్ 15 (ప్రజాజ్యోతి)** నల్లగొండ జిల్లా పోలీసు కార్యాలయంలో మూడు రోజుల పాటు నిర్వహించుకున్న పోలీసుయాన్వల్ గేమ్స్ %డ% స్పోర్ట్స్ మీట్ ముగింపు వేడుకలకు ముఖ్య అతిధిగా రోడ్డు మరియు భావనల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి విచ్చేసి వివిధ ఆటలలో గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేశారు. దాదాపు మూడు సబ్ డివిజన్ లో నుండి 300 మంది ఈ స్పోర్ట్స్ మీట్లో పాల్గొన్నారు. ఈ క్రీడలో కబడ్డీ, వాలీబాల్,ఫుట్ బాల్, క్రికెట్, తగ్ ఆఫ్ వార్ క్రీడలలో ఏ.ఆర్ నల్లగొండ జట్లు ప్రథమ బహుమతిగా గెలుపొందగా,నల్లగొండ సబ్ డివిజన్ క్రీడాకారులు ద్వితీయ బహుమతి గెలుపొందారు. ఓవర్ అల్ చాంపియన్ షిప్ గా ఏ.ఆర్ జట్టు బహుమతిని స్వీకరించారు.

# 15నెల్లో రెండుసార్లు హాజరు

**57లక్షల జీతం మాత్రం జమ**

**కెసిఆర్ గైర్హాజరుపై రేవంత్ మండిపాటు**

**హైదరాబాద్,మార్చి15:** 15 నెలలుగా అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకుండా జీతభత్యాలు పొందుతున్న ఏకైక ప్రతిపక్షనేత కెసిఆర్ అని సిఎం రేవంత్ రెడ్డి ఆగ్రహించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై తెలంగాణ శాసన మండలిలో సీఎం రేవంత్ రెడ్డి సెటైర్లు వేశారు. కేసీఆర్ వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తున్నారా? లేక వర్క్ ఫ్రమ్ ఫామ్‌హౌసా? అంటూ ఎద్దేవా చేశారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై సమాధానం చెబుతూ.. ఎమ్మెల్యేగా కేసీఆర్ ఇప్పటివరకూ రూ.57 లక్షల జీతం తీసుకుని కేవలం రెండు సార్లు మాత్రమే అసెంబ్లీకి వచ్చారని మండిపడ్డారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..'కేసీఆర్ ఆరోగ్యంగా ఉండాలని, అసెంబ్లీకి రావాలని కోరుతున్నా. నిద్రపోయే వారిని లేపొచ్చు కానీ.. నటించే వారిని లేపలేం. సభకు వచ్చి కేసీఆర్ విలువైన సూచనలు ఇవ్వాలి. ఆయన సభకు రాకుండానే లక్షల రూపాయలు జీతంగా తీసుకుంటున్నారు. అసెంబ్లీకి కేసీఆర్ రారు.. ఆయన తన నియోజకవర్గంలోనూ క్షేత్రస్థాయిలో పర్యటించరని అన్నారు. . రైతుల ఆత్మహత్యలకు వారి అప్పులే ప్రధాన కారణం. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేశాం. ఆరు నెలల్లోనే రూ.25 వేల కోట్ల రుణమాఫీ కింద చెల్లించాం. అన్నదాతలకు క్వింటాల్ వరికి రూ.500 బోనస్ ఇస్తున్నాం. కాళేశ్వరం నుంచి చుక్క నీరు రాకుండానే 1.57 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి సాంధించాం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టింది కాళేశ్వరం కాదు.. కూలేశ్వరం అని ప్రజలే అంటున్నారు. కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులే రైతులకు నీరిస్తున్నాయి. ఎన్నికల కోడ్ సాకుతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు ఇవ్వలేదు. మేం అధికారంలోకి వచ్చాక రైతుబంధు చెల్లించాం. భూమి లేని రైతు కూలీలకు ఆత్మీయ భరోసా ఇచ్చాం. రైతు కూలీలకు ఏటా రూ.12 వేలు ఇచ్చే పథకం తెచ్చాం. కాళేశ్వరం నుంచి చుక్కనీరు లేకుండా రికార్డు స్థాయి పంటలు పండాయి.

# తొగర్రాయిలో మహా అన్నదానం

**దేవాలయ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వరరావు**



**కోదాడ టౌన్, మార్చి 15 (ప్రజాజ్యోతి):** కోదాడ మండలం, తొగర్రాయి గ్రామం లోని ప్రముఖ శ్రీ సంతాన వేణుగోపాల స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. అనంతరం మహా అన్నదానం నిర్వహించారు. దేవాలయ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వరరావు, వేద పండితులు నల్లాన్ చక్రవర్తుల రామకృష్ణ ఆచార్య, రాజన్ ఆచార్య, దేవాలయ అర్చకులు ముడుంబ విష్ణువర్ధన ఆచార్య, గ్రామ పురోహితులు రాకేష్ శర్మ, నందుల లక్ష్మీనరసింహశాస్త్రి,యాదా రమేష్, శ్రీనివాసరావు, అచ్యుతారాం, దేవరశెట్టి నారాయణరావు, దేవాలయ కమిటీ సభ్యులు సింగరయ్య, ఏడుకొండలు, ఉపేందర్, గోపిరెడ్డి, యర్రయ్య, పల్లె బాబు,దొంగల అనిత, నాగమణి, లింగేశ్వరి, లక్ష్మి, రాంబాయి, అరుణ పాల్గొన్నారు.

# నెల్లికంటి సత్యంకు శుభాకాంక్షలు తెలిపిన చెడే చంద్రయ్య

**అడ్డగూడూర్ మార్చి 15 (ప్రజా జ్యోతి)** ఉమ్మడి నల్గొండ జిల్లా వాస్తవ్యులు సిపిఐ నల్గొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ఎంఎల్ఏ కోటా లోఎమ్ఎల్సీగా నియమి తులైన సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సభ్యులు చెడే చంద్రయ్య. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ సిపిఐ కాంగ్రెస్ ఎన్నికల ఒప్పందంలో భాగంగా ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన సత్యం



కు ఎం ఎల్ సి రావడం ఉమ్మడి నల్గొండ జిల్లా కమ్యూనిస్టు పార్టీ కి దక్కిన గౌరవం అని అన్నారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఆర్థికేశయ్య నియామకం

**పెన్ పహాడ్,మర్చి 15(ప్రజా జ్యోతి):**



కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేసిన కాంగ్రెస్ సీనియర్ నాయ కుడు ఆర్థికేశయ్య కి ప్రభుత్వం సముచిత స్థానాన్ని కల్పిం చింది. మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామా నికి చెందిన ఆర్థికేశయ్యను సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్గా నియమించారు. వారి స్వగృహంలో పలువురు కాంగ్రెస్ నాయకులు యువకులు ప్రశంసించి శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్థికేశయ్య మాట్లాడుతూ తమ నియమకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉమ్మడి నల్గొండ జిల్లా మంత్రి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి, ఏఐసీసీ మెంబెర్ సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి, రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తూముల భుజంగరావు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు తూముల సురేష్ రావు, కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని కృషి చేయాలి

- చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి. - పెద్దవారిని మహిళలను గౌరవించాలి
- రోడ్డు భద్రత, సైబర్ మోసాలు, డ్రగ్స్ నిర్మూల సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఇతరులను చైతన్య పరచడంలో ముందుండాలి
- ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న వసతులు సద్వినియోగం చేసుకోవాలి- కె. నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా



**మునగాల మార్చి 15 (ప్రజాజ్యోతి):** మునగాల పోలీసుల ఆధ్వర్యంలో ఈరోజు మునగాల మండల కేంద్రంలో గల ప్రభుత్వ మోడల్ పాఠశాల నందు విద్యార్థులకు లక్ష్యాలు సాధించడం, మంచి అలవాట్లు అనే అంశంపై నిర్వహించిన అవగాహన సదస్సు నందు జిల్లా ఎస్పీ శ్రీ కె నరసింహ ఐపిఎస్ గారు ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు సలహాలు అందించి వారిలో ఉత్సాహం నింపినారు. ఎస్పీ గారు చేతుల మీదుగా విద్యార్థులకు పుస్తకాలు సామాగ్రి అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ యువత విద్యార్థులు దేశ సంపద దేశ భవిష్యత్తు విద్యార్థులు యువతపై ఆధారపడి ఉన్నది కావున విద్యార్థుల్లో యువతలో మార్పు రావాలి చెడు వ్యసనాలకు దూరంగా ఉండి బాధ్యతగా నడుచుకోవాలని కోరారు. తోటి విద్యార్థులతో మంచిగా కలిసిమెలిసి ఉండాలి అన్నారు. విద్యార్థులు లక్ష్యాలను పెంచుకొని అవి సాధించే దిశలో కృషి చేయాలని, భవిష్యత్తులో మంచి స్థాయికి గురువులకు తల్లిదండ్రులకు సొంత గ్రామానికి మంచి పేరు తేవాలని కోరారు. ప్రభుత్వాలు మంచి వసతులతో మంచి విద్యాబోధనని అందిస్తున్నాయని ప్రతి ఒక్కరు చదువుల్లో ముందుండాలని కష్టపడి చదువుకోవాలని నేర్చుకోవాలన్న తపన ప్రతి వారిలో ఉండాలని అన్నారు. ఉపాధ్యాయులు చెప్పే అంశాలను శ్రద్ధగా ఆసక్తితో నేర్చుకోవాలని అన్నారు. ప్రస్తుత సమాజంలో సోషల్ మీడియా, ఇంటర్నెట్ ప్రభావం చాలా ఉన్నది విద్యార్థులు దాని ప్రభావానికి లోనవలుండా మంచి కోసం సద్వినియోగం చేసుకోవాలి. రోడ్డు భద్రత, డ్రగ్స్ నిర్మూల, సైబర్ మోసాల నిర్మూల, మహిళలపై వేధింపు, బెట్టింగ్ లులాంటి సామాజిక అంశాలు అసాంఘిక చర్యలు నిర్మూలించడంలో సమాజంలో చైతన్యం కలిగించాలి అన్నారు. బాధ్యతగా ఉండాలని కోరారు. డ్రగ్స్ వల్ల యువత నిర్వీర్యం అవుతుంది, భవిష్యత్తు నాశనం అవుతుంది డ్రగ్స్ కు దూరంగా ఉండాలి అన్నారు. మహిళలను పెద్దవారిని గౌరవించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో మునగాల సర్కిల్ సీఐ రామకృష్ణా రెడ్డి, ఎస్ఐ ప్రవీణ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, పౌరులు అన్నారు.

# రైతులను ఆదుకోండి

### కేంద్రమంత్రికి మంత్రి తుమ్మల లేఖ

**హైదరాబాద్,మార్చి15:** పసుపు ధరలను పెంచి కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలనిమంత్రి తుమ్మల నాగేశ్వరరా రావు కేంద్రాన్ని కోరారు. ఈ మేరకు ఆయన కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ దృష్టికి తీసుకెళ్లారు. పసుపు ధర పడిపోయే సూచనలు కనిపిస్తున్నాయం మంత్రి లేఖ రాశారు. రాష్ట్రంలో పసుపు ధరలపై దృష్టి సారించి పసుపు రైతులను ఆదుకోవాలని తుమ్మల లేఖలో కోరారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం కింద పసుపును కొనుగోలు చేయాలని కోరారు. ఎన్ఏఎఫ్ఈడీ ద్వారా మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద పసుపు సేకరణ చేయాలనీ కేంద్రమంత్రి శివరాజ్ చౌహాన్‌ను మంత్రి తుమ్మల కోరారు. రాష్ట్రంలో పసుపు సాగు సుమారు 42,093 ఎకరాలు అని.. 1,25,436 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి జరిగిందన్నారు. ప్రస్తుతం, పసుపు ధర క్వింటాల్‌కు రూ.17,000 నుంచి రూ.11,000 మధ్య ఉందన్నారు. అయితే ఇది మరింత తగ్గే సూచనలు ఉన్నాయన్నారు. ఇంకా గత సంవత్సరం పసుపు నిల్వలు అమ్ముడుపోలేదని తెలిపారు. గత రెండు సంవత్సరాల్లో పసుపు ధరల నాణ్యత ఆధారంగా దాదాపు 17? నుంచి 27? వరకు తగ్గాయన్నారు. రైతులను ఆర్థిక నష్టాల నుంచి రక్షించడానికి తక్షణ జోక్యం చేసుకోవాలని వినతి చేశారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సు మేరకు సాగు ఖర్చు ఆధారంగా మార్కెట్ ఇంటర్వెన్షన్ ప్రైస్‌తో ఎన్ఏఎఫ్ఈడీ ద్వారా మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద పసుపును కొనుగోలు చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖలో కోరారు. అంతకు ముందు కూడా కేంద్రమంత్రికి లేఖ రాసిన మంత్రి.. మార్చి నెలలో అధికమొత్తంలో పసుపు పంట మార్కెట్ కు వచ్చే అవకాశం ఉన్నందున రైతులు నష్టపోకుండా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని లేఖలో పేర్కొన్నారు.

# హెచ్ఎండిఏ పరిధి విస్తరణతో...
# అభివృద్ధివైపు మునుగోడు అడుగులు

- త్రిబుల్ ఆర్ దక్షిణ భాగం కొత్త అలైన్మెంట్ ఖరారు అయినట్లేనా...!
- ట్రిపులర్ కొత్త సర్వే ప్రకారం హెచ్ఎండిఏ పరిధి పెంపు
- హెచ్ఎండిఏ పరిధి పెరగడంతో త్రిపుల్ ఆర్ పరిధి స్పష్టం
- హెచ్ఎండిఏ పరిధిలోకి మునుగోడు లో నాలుగు మండలాలు
- గట్టుప్పల్ మండలానికి పట్టనున్న మహర్దశ
- ఓ ఆర్ ఆర్ నుంచి త్రిబుల్ ఆర్ లను కలుపుతూ
- పలు గ్రీన్ ఫీల్డ్ రహదారులు

**నల్గొండ, సంస్థాన్ నారాయణపురం, మార్చి 15, (ప్రజాజ్యోతి ప్రతినిధి) :** రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ మెట్రో డెవలప్మెంట్ అథారిటీని (హెచ్ఎండిఏ) పరిధిని మరింత విస్తరించి దాని పరిధిని పెంచుతున్నది. భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని హైదరాబాద్ పరిధిని పెంచుతూ నూతనంగా రోడ్లు, రైల్వే లైన్, ఉపాధి, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ప్రణాళికలు సిద్ధం చేస్తుంది. ట్రిపుల్ ఆర్ పరిధిలో ఉపాధి కల్పనకు పరిశ్రమల ఏర్పాటు, ఫ్యూచర్ సిటీ, ఫార్మసిటీ ల నిర్మాణం, అన్ని గ్రామాలను, ఓ ఆర్ ఆర్ నుంచి నూతనంగా నిర్మించే ట్రిపులర్ రోడ్డును కలుపుతూ పాలు చోట్ల విశాలమైన గ్రీన్ ఫీల్డ్ రహదారులు నిర్మించనున్నది. హెచ్ఎండిఏ పరిధి విస్తరణతో వెనకబడిన మునుగోడు నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోయే అవకాశాలు ఉన్నట్లుగా తెలుస్తుంది. నూతనంగా ఏర్పడిన గట్టుపల్ మండలానికి మరింత మాహర్దశ పట్టనున్నట్లుగా స్పష్టమవుతున్నది. గతంలో హెచ్ఎండిఏ పరిధి 7257 చదరపు కిలోమీటర్ల పరిధిలో ఉండగా ప్రభుత్వం మూడు రోజుల క్రితం హెచ్ఎండిఏ పరిధిని నిర్ణయిస్తూ జీవో ఎంఎస్ నెంబర్ 68 ను విడుదల చేసింది. ప్రభుత్వం నూతనంగా నిర్ణయించిన ప్రకారం 10,472 చదరపు కిలోమీటర్ల వరకు విస్తరించనున్నది. దీనితో హెచ్ఎండిఏ పరిధి 11 జిల్లాలు, 104 మండలాలు, 1355 గ్రామాలుగా తన పరిధిని పెంచుకుంటున్నది. ఆర్ ఆర్ ఆర్ రోడ్డును రెండు భాగాలుగా విస్తరించి ఉత్తరా దక్షిణ భాగాలుగా నిర్మాణాలు చేపట్టడానికి ఇప్పటికే కేంద్ర ప్రభుత్వంతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఉత్తర భాగం ట్రిపుల్ ఆర్ రోడ్డు నిర్మాణానికి అలైన్మెంట్ ను పూర్తి చేసి ఇప్పటికే భూ సేకరణ దాదాపుగా పూర్తి చేస్తున్నది. దక్షిణ భాగంలో మాత్రం గతంలో చేసిన సర్వే ను మార్చి ఇటీవల పరిధిని పెంచి మరో సర్వే నిర్వహించారు. ఈ సర్వే తో త్రిబుల్ ఆర్ పరిధి గతంలో కంటే ఎక్కువగా పెరిగిపోతున్నది. ఇప్పటివరకు ప్రజలలో పాత సర్వే నా.. కొత్త సర్వే ప్రకారం ట్రిపులర్ రోడ్డు నిర్ధారిస్తారా......? అనే అనుమానాలు పొంచి ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం రెండు రోజుల క్రితం హెచ్ఎండిఏ పరిధిని ట్రిపుల్ ఆర్ వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటించి గ్రామాల పేర్లను ప్రకటించడంతో ప్రజలలో రోడ్డు నిర్మాణం పై కొంత స్పష్టత వస్తున్నట్లుగా తెలుస్తోంది. ఇటీవల నూతనంగా సర్వే చేసిన గ్రామాలు హెచ్ఎండిఏ పరిధిలోకి తీసుకోవడంతో దక్షిణ భాగం ట్రిపులర్ పరిధి కూడా నూతన సర్వే ప్రకారమే విస్తరించనున్నట్లుగా స్పష్టమవుతున్నది. సంస్థాన్ నారాయణపురం మండలంలో పాత సర్వే కాకుండా నూతన సర్వే ప్రకారం రోడ్డును ఐదు కిలోమీటర్ల కు పైగా పరిధిని పెంచుతూ సర్వే నిర్వహించారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సర్వే ప్రకారం సంస్థాన్ నారాయణపురం మండలంలో గుడిమల్కాపురం, కోతులాపురం గ్రామాల మధ్య నుంచి చిమిర్యాల, సేరిగూడం, సంస్థాన్ నారాయణపురం గ్రామాలకు తూర్పు భాగము నుంచి ట్రిపులర్ రోడ్డును నిర్ధారించారు. కానీ ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ధారించిన నూతన సర్వే ప్రకారం సర్వేలు , పుట్టపాక గ్రామాలకు తూర్పు వైపు నుంచి రోడ్డు వెళ్లే విధంగా సర్వే నిర్వహించారు. ప్రస్తుతం హెచ్ఎండిఏ పరిధి విస్తరణ కూడా దక్షిణ భాగం ట్రిపులర్ కోసం నూతనంగా చేపట్టిన సర్వే ప్రకారమే గ్రామాలను నిర్ధారించడంతో ట్రిపులర్ రోడ్డు పరిధిని ప్రభుత్వం చెప్పకనే స్పష్టం చేస్తున్నట్లుగానే తెలుస్తోంది.

**మునుగోడు నియోజకవర్గంలో నాలుగు మండలాలు హెచ్ఎండిఏ లోకి**

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా హెచ్ఎండిఏ పరిధిని పెంచడంతో మునుగోడు నియోజకవర్గం లోని ఏడు మండలా లో నుంచి చౌటుప్పల్, సంస్థాన్ నారాయణపురం, గట్టుపల్, మర్రిగూడ మండలాలు పూర్తిగా హెచ్ఎండిఏ పరిధిలోకి వెళ్తున్నాయి. సంస్థాన్ నారాయణపురం మండలంలోని మల్లారెడ్డిగూడెం, గుజ్జ గ్రామాలు మినహా మండలం పూర్తిగా హెచ్ఎండిఏ పరిధి లోకి వెళ్తున్నది. నూతనంగా ఏర్పడిన గట్టుప్పల్ మండలం, మర్రిగూడ మండలాలు పూర్తిగా హెచ్ఎండిఏ పరిధిలోకి వెళుతున్నాయి. గతంలో చౌటుప్పల్ మండలంలో కొన్ని గ్రామాలు మినహాయింపు ఉండేది. ప్రస్తుతం చౌటుప్పల్ మండలం పూర్తిగా హెచ్ఎండిఏ పరిధిలోకి వెళ్ళనున్నది. నాంపల్లి మండలంలో కేవలం స్వాములవారి లింగోటం గ్రామం మాత్రమే హెచ్ఎండిఏ పరిధిలోకి వెళ్తున్నది. మిగిలిన చండూరు, మునుగోడు, నాంపల్లి మండలాలు హెచ్ఎండిఏ పరిధిలోకి రావడం లేదు. ఇప్పటివరకు అభివృద్ధిలో వెనుక బడిపోయిన మునుగోడు నియోజకవర్గం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రోడ్డు రైలు మార్గాలు నిర్మించాలని నిర్ణయాలతో భవిష్యత్తులో అభివృద్ధి వైపు పరిగెత్తే అవకాశాలు ఉన్నట్లుగా ప్రజలు భావిస్తున్నారు.



**గట్టుప్పల్ మండలానికి కలిసి వస్తున్న కాలం**

మునుగోడు నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన గట్టుప్పల మండలానికి కాలం కలిసి వస్తున్నట్లుగా తెలుస్తుంది. కేంద్ర ప్రభుత్వం నూతనంగా చేపడుతున్న హై స్పీడ్ రైలు మార్గం గట్టుప్పల్ మండలం నుంచే వెళుతుండడం, ఎక్కడా ఆగని ఆ రైలుకు గట్టుప్పలలో మాత్రమే ఆగి వెళ్లే అవకాశం కల్పిస్తుండడం, రాష్ట్ర ప్రభుత్వం గట్టుప్పల్ మండలాన్ని హెచ్ఎండిఏ పరిధిలోకి తీసుకోవడం, ఆర్ ఆర్ ఆర్ రోడ్డు కూడా ఇక్కడి నుంచే వెళు తుండడంతో గట్టుప్పల మండలానికి భవిష్యత్తు పూర్తిగా కలిసివచ్చే కాలంగానే రాజకీయ నాయకులు, ప్రజలు భావిస్తున్నారు. ఒకేసారి రోడ్డు, రైలు మార్గాలతో పాటు హెచ్ఎండిఏ పరిధిలోకి గట్టుప్పల్ మండలం వెళ్లడం తో ఆ మండలానికి భవిష్యత్తులో మహర్దశ పట్టనున్నట్లుగా స్పష్టమవుతున్నది.

# కృతజ్ఞత సభకు సర్వం సిద్ధం

**నేడు తుంగతుర్తి బహిరంగ సభ.. ఏర్పాట్లు పూర్తి**

**స్థానిక సంస్థల ఎన్నికల శంఖారావానికి నాంది పలకనున్న సభ**

**వెంపటి పెద్ద చెరువు రిజర్వాయర్ ఏర్పాటుకు కృషి చేస్తా**

**30 వేల జనం తరలింపే లక్ష్యం**

**ఏర్పాట్లను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ తో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే మందుల సామేల్**



**తుంగతుర్తి, మార్చి 15,(ప్రజా జ్యోతి)** వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు శంఖారావాన్ని పూరిస్తున్నట్లు కనిపిస్తుంది తుంగతుర్తి వాతావరణం. నేడు తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించనున్న కాంగ్రెస్ పార్టీ కృతజ్ఞత సభకు సుమారు 20 వేల మందితో ఆదివారం సాయంత్రం 3 గంటలకు నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఎస్సీ వర్గీకరణ బీసీ కులగణను విజయవంతంగా చేసిన సందర్భంగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన భారీ బహిరంగ సభకు ఉమ్మడి నల్లగొండ జిల్లా మంత్రులతో పాటు ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీలు, జుక్కల్, ధర్మపురి, మానకొండూరు, చేవెళ్ల ఎమ్మెల్యేలతో పాటు ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్యేలు హాజరవుతున్నడంతో తుంగతుర్తి ప్రధాన వీధులు కాంగ్రెస్ పార్టీ జెండాలు, ఫ్లెక్సీలతో హడావుడి చేస్తున్నాయి. తుంగతుర్తి వేదికగా ప్రతిపక్ష పార్టీల తీరును ఎండగట్టేలా నాయకుల ప్రసంగం సాగనున్నట్లు సమాచారం. సాయంత్రం ప్రారంభమయ్యే బహిరంగ సభ ఏర్పాట్లను సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ తో కలిసి ఎమ్మెల్యే మందుల సామెల్ సభ ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ... దశాబ్ద కాలంగా గత ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ, బిసి కులగణను చేపట్టడంలో విఫలమయ్యాయని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గాని గత తెలంగాణ ప్రభుత్వంలో గాని బీసీ గణన,ఎస్సీ గణన ఇంత వరకు చేయలేదని సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగణన నిష్పక్షపాతంగా చేసిన ఘనత మా ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే ఉందని తెలియజేస్తూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆ రెండిటినీ అమలు చేస్తుందని అందుకు కృతజ్ఞత పూర్వకంగా ఈ భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మండల పరిధిలో వెంపటి పెద్ద చెరువు ను రిజర్వాయర్ ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. కరివిరాల కొత్తగూడెం గ్రామంలో 20 వేల మెట్ట టన్నుల గోదాం ఏర్పాటుకు మంత్రి దృష్టికి తీసుకు వెళ్తానని చెప్పారు. ఇటీవల నిండు అసెంబ్లీలో దళిత స్పీకర్ పై నేను పెద్ద నాయకుని అనే ఆలోచనతో సూర్యాపేట ఎమ్మెల్యే అహంకార పూరిత మాటలు మాట్లాడడం తగదని మండిపడ్డారు. నేడు నిర్వహించే సభ విజయవంతానీకి ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, రాష్ట్ర నాయకులు అభిషేక్ రెడ్డి, ఇందుర్తి వెంకటరెడ్డి,జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, దాసరి శీను, దాయం ఝాన్సీ రాజిరెడ్డి, కలకొట్ల మల్లేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తప్పట్ల శంకర్, యువజన నాయకులు కోరుకోప్పుల నరేష్, కొమ్ము జోహార్, పసుల అశోక్ యాదవ్,కొండ రాజు, అనూక్, మాచర్ల అనిల్,గుండగాని మహేందర్,పాల్వాయి నాగరాజు, చింతకుంట్ల బాబు,బొడ్డు వెంకట్, మిరియాల నాగయ్య, మంగళపల్లి నాగరాజు, వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# జోరుగా చెరువు మట్టి అక్రమ రవాణా

**- అనుమతికి మించి తవ్వకాలు ఇట్టుక బట్టీలకు తరలింపు - ప్రేక్షక పాత్ర పోషిస్తున్న అధికారులు**



**చౌటుప్పల్, మార్చి 15 (ప్రజా జ్యోతి)** మండలం లోని పలు చెరువుల్లో అక్రమ మట్టి దందా జోరుగా సాగుతున్నది. రాజకీయ అండదండలతో చెరువులను దక్కించుకున్న అక్రమార్కులు అనుమతికి మించి మట్టి తీసి చెరువులను కొల్లగొడుతున్నారు. సంబంధిత అధికారులను మచ్చిక చేసుకొని దందాను యథేచ్ఛగా సాగిస్తున్నట్లు తెలుస్తోంది.ఎలాంటి వే బిల్లులు లేకుండా చెరువుల నుంచి నేరుగా మట్టిని ఇటుక బట్టీలకు తరలిస్తున్నారు. నిబంధనలను తుంగలో తొక్కి, ప్రభుత్వ ఆదాయానికి పెద్ద ఎత్తున గండి కొడుతూ మట్టిని తరలించుకుపోతున్నారు.ఎవరు అధికారంలో ఉంటే వారిని మచ్చిక చేసుకుంటూ ఇటుక బట్టీల యజమానులు తమ వ్యాపారాన్ని, మట్టి దందాను మూడు పువ్వులు ఆరు కాయలుగా నడిపించుకుంటున్నారు. ప్రభుత్వానికి పన్నుల రూపేణా చెల్లించాల్సిన సొమ్మును చెల్లించకుండా పెద్దఎత్తున ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు.

**- అనుమతికి మించి.. పరిమితికి పెంచి**

తాజాగా అక్రమ మట్టి తవ్వకాల బాగోతం ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి.చౌటుప్పల్ మున్సిపల్ పరిధి లక్కారం లో చెరువులో అనుమతికి మించి మట్టిని తరలిస్తున్నారు. దింతో గ్రామస్థులు మండిపడుతున్నారు. కాంట్రాక్టర్లు అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని ఇరిగేషన్ అధికారులు చెప్పిన పట్టించుకోవడంలేదని ప్రజల ఆరోపిస్తున్నారు.

**ప్రేక్షక పాత్ర పోషిస్తున్న ఇరిగేషన్ అధికారులు**

అనుమతుల మాటున అక్రమంగా తవ్వకాలు జరిపిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఇరిగేషన్, మైనింగ్ అధికారులు మౌనంగా ఉండడం విశేషం. అధికార పార్టీకి చెందిన నేతల భాగస్వామ్యం ఈ దందాలో ఉన్నట్లు సమాచారం. అంతేకాదు ఇరిగేషన్, మైనింగ్ అధికారులకు సైతం అక్రమంగా మట్టి తవ్వకాలు, తరలింపు వ్యవహారం ముందస్తు ఒప్పందం ప్రకారమే జరిగినట్లుగా తెలుస్తోంది.

## క్రీడలలో రాణించడం

# భవిష్యత్తుకు లక్ష్యం

**- ప్రతి మనిషి జీవితంలో క్రీడలు చాలా ముఖ్యం**

**- రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**




**నల్గొండ మార్చి 15(ప్రజా జ్యోతి ప్రతినిధి):** ప్రతి మనిషి జీవితంలో క్రీడలు చాలా ముఖ్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ముఖ్యంగా పోలీసులకు శారీరక ధారుఢ్యాన్ని పెంపొందింప జేసుకోవడంలో క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని చెప్పారు. నల్గొండ జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో 3 రోజులపాటు నిర్వహిస్తున్న వార్షిక క్రీడలు, గేమ్స్ పోటీల ముగింపు సమావేశం శనివారం నిర్వహించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అందరికీ 24 గంటలు సేవ చేసే పోలీసులకు క్రీడా పోటీలు నిర్వహించడం సంతోషమని అన్నారు. పోలీసుల కొత్త క్వార్టర్ల నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి వెంటనే మంజూరు చేయిస్తామని తెలిపారు. జిల్లాలో పోలీసులు మత్తు పదార్థాల నియంత్రణకు చాలా కృషి చేశారని, నల్గొండ జిల్లాను పూర్తిగా మాదక ద్రవ్య రహిత జిల్లా గా తీర్చిదిద్దేదుకు కృషి చేయాలని కోరారు. మత్తుపదార్థాల కారణంగా యువత పక్కదారి పడుతున్నారని, అలా కాకుండా చూడాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని తెలిపారు. అలాగే జిల్లాను ప్రశాంతంగా ఉంచడంలోనూ , రానున్న రంజాన్ పండుగను ప్రశాంత వాతావరణంలో, సోదర భావంతో కలిసిమెలిసి జరుపుకోవడంలో ప్రతి ఒక్కరు సహకారం అందించాలని, పోలీసులు ఎల్లప్పుడూ శాంతిభద్రతలను కాపాడాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ రెవెన్యూ, పోలీస్ క్రీడ పోటీలను నిర్వహించేందుకు ప్రయత్నం చేస్తామని తెలిపారు. పోలీసులకు క్రీడా స్ఫూర్తి చాలా అవసరం అని అన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమైనప్పటికీ క్రీడల ద్వారా అనేక అంశాలను నేర్చుకోవచ్చని, విజయం కంటే కృషి గొప్పదని అన్నారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ మాట్లాడుతూ పోలీస్ వార్షిక క్రీడలు, గేమ్స్ పోటీల సందర్భంగా సుమారు 600 మంది పోలీసులు పాల్గొన్నారని తెలిపారు. నల్గొండ, దేవరకొండ, మిర్యాలగూడ తో పాటు, అన్ని డివిజన్ల పోలీసులు ఈ క్రీడల్లో పాల్గొన్నారని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో మెడల్స్ సాధించిన పోలీస్ లు జిల్లా పోలీసులలో ఉన్నారన్నారు. పోలీస్ పరేడ్ మైదానంలో సిసి రోడ్లతో పాటు, డార్మెటరీ గదుల మరమ్మతుకు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అడిగిన వెంటనే సహాయం చేసినందుకు ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రీడలలో పోలీస్ అధికారులు పాల్గొన్నారు. కాగా మూడు రోజుల పాటు నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు ఆర్ అండ్ డి శాఖ మంత్రి, జిల్లా కలెక్టర్, ఎస్పీలు బహుమతులను అందజేశారు.

